

# విజయభాను




విశాఖపట్నం, గురువారం 06-09-2018 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 41 సంచిక : 335 పేజీలు : 8 వెల : 1 రూపాయి

### ఆకాశమే హద్దుగా

# ఎదగండి

- ఉపాధ్యాయులే విద్యార్థులకు మార్గదర్శి
- ఉపాధ్యాయులకే మానవ వనరుల అభివృద్ధి బాధ్యత
- అందరం శ్రమిస్తేనే అత్యుత్తమ ఫలితాలు
- ఏపీని ఎడ్యుకేషన్ హబ్‌గా తీర్చిదిద్దుతా
- గురుపూజోత్సవ సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు



మంగళగిరి: ఆకాశమే హద్దుగా ఎదిగే అవకాశం విద్యార్థులకు వుందని, ఆ దిశగా వారిని నడిపించే దిక్సూచిలా ఉపాధ్యాయులు వుండాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడం ద్వారా రాష్ట్రాన్ని మేలైన మానవ వనరులకు గమ్యస్థానంగా మలచాలని, ఈ బాధ్యతను ఉపాధ్యాయులు తీసుకోవాలని కోరారు. మానవ వనరుల అభివృద్ధికే బడ్జెట్‌లో ఎక్కువ నిధులు ఖర్చు చేస్తున్నామని ముఖ్యమంత్రి వెల్లడించారు.

బుధవారం మంగళగిరిలో జరిగిన గురుపూజోత్సవ వేడుకలకు హాజరైన ముఖ్యమంత్రి ఒక సాధారణ కుటుంబంలో పుట్టిన సర్వేపల్లి రాధాకృష్ణన్ రాష్ట్రపతిగా ఎదగడం ఆయన పట్టుదలకు నిదర్శనమని గుర్తుచేశారు. అదే పట్టుదల, స్ఫూర్తి ఇప్పుడు అందరికీ కావాలన్నారు. రాధాకృష్ణన్ వంటి వ్యక్తి

తరువాయి 2లో..

### జగన్‌మోహన్‌రెడ్డి ప్రజా సంకల్పయాత్రకు

# బ్రహ్మరథం

**జన్మభూమి కమిటీ మాఫియా**

**చిత్తశుద్ధి లేని చంద్రబాబు ప్రభుత్వం**

**అవినీతి రాజకీయ ప్రక్షాళన జరగాలి**

సబ్బవరం: వై.ఎస్. జగన్‌మోహన్ రెడ్డి ప్రజా సంకల్పయాత్రలో భాగంగా మండలంలోని గుల్లేపల్లి గ్రామం నుండి బుధవారం ప్రారంభించి నాలుగు కిలోమీటర్లు నడుచుకుంటూ పాతరోడ్డు సమీపంలో లంచ్‌కి విశ్రాంతి తీసుకుని అనంతరం మధ్యాహ్నం 4 గంటలకు పాదయాత్ర కొనసాగించి మధ్యలో బీసీ సెల్ అధ్యక్షుడు కొటాన రాము ఇంటి వద్ద 2,900 కిలోమీటర్ల మైలురాయి దాటినట్లు ఒక మొక్కను నాటారు. అనంతరం పాతరోడ్డు నుంచి పాదయాత్ర చేస్తూ సబ్బవరం చేరుకొని వైసీపీ కార్యాలయం చోడవరం రోడ్డులో బహిరంగ సభలో జగన్ మాట్లాడుతూ టీడీపీ వారు గజానికి ఒక కబ్జాకోరు తయారుచేశారని ఆరోపించారు. పెందుర్తి నియోజకవర్గంలో ఒక దళిత మహిళను నగ్నంగా నిలబెట్టారని ఇది ఎంతవరకు సమంజసమని అన్నారు. ప్రతి పనిలోని స్కాంలు పెదబాబుకి ఇంత, చినబాబుకి ఇంత అని వాటాలు వేసుకుని ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని, స్థానిక ఎమ్మెల్యే కొడుకు ప్రతి పనిలోని కరక్షన్ చేస్తున్నారని ఆరోపించారు. మాజీ సైనికుల భూములు లాక్కొని బినామి పేర్ల డాక్యుమెంట్ తయారుచేస్తున్నారని అన్నారు. జన్మభూమి కమిటీ వారు ప్రతి పనిలోను లంచాలు తీసుకుంటూ ఎవ్వరైనా ఎదురు



తిరిగితే అరెస్టు చేస్తున్నారని అన్నారు. ఇది ఒక మాఫీయాగా తయారయిందని ఆయన ఆరోపించారు. మండలంలోని చెరువులో మట్టిని తవ్వించి జేబులు నింపుకున్నారని ఆరోపించారు. నీరు-చెట్టు కార్యక్రమం చేపట్టి కొన్ని కోట్లు స్వాహా చేశారని ఆరోపించారు. గత ఎన్నికల్లో పంచగ్రామాల సమస్యలు తీరుస్తానని

తరువాయి 7లో..



## ముందస్తు ఎన్నికలపై ఊహాగానాలే

**తెలంగాణ ఈసీ రజత్ కుమార్**

హైదరాబాద్: ముందస్తు ఎన్నికలకు సంబంధించి కేవలం ఊహాగానాలే వినిపిస్తున్నాయని తెలంగాణ రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి రజత్ కుమార్ అన్నారు. ఒకవేళ శాసనసభను రద్దు చేస్తే, ముందస్తు ఎన్నికలు నిర్వహించాలని కేంద్ర ఎన్నికల సంఘం నిర్ణయిస్తే అందుకు అనుగుణంగా తాము నడుచుకుంటామని ఆయన చెప్పారు. షెడ్యూల్ ప్రకారం

తరువాయి 2లో..

## టీచింగ్ వృత్తి ఉన్నతమైనది

**జనసేన అధినేతపవన్ కల్యాణ్**

హైదరాబాద్: ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జనసేన అధినేత పవన్ కల్యాణ్ వీడియో ఒకటి సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. టీచర్ల గురించి మాట్లాడిన వీడియో అది. టీచర్లకు మంచి జీతాలు ఇచ్చి.. నాణ్యమైన విద్యను

తరువాయి 2లో..



## విశాఖలో మరో అంతర్జాతీయ వేడుక

**డిసెంబరులో డబ్ల్యూహెచ్‌వో సదస్సు**

**194 దేశాల ప్రతినిధులు రాక**

**పలు సమస్యలకు సాంకేతిక పరిష్కారాలు**

**ఆరోగ్య ప్రపంచ నిర్మాణానికి కృషి**

విశాఖపట్నం: అంతర్జాతీయ స్థాయిలో మరో వేడుక నిర్వహణకు విశాఖపట్నం వేదిక కాబోతుంది. నగరంలో ఏర్పాటవుతున్న మెడ్‌టెక్ జోన్‌లో డిసెంబరు 13 నుంచి 15వ తేదీ వరకు 4వ ప్రపంచ ఆరోగ్య సంస్థ(డబ్ల్యూహెచ్‌వో) విశ్వ వైద్య పరికరాల సదస్సు(గ్లోబల్ మెడికల్ డివైజ్ ఫోరమ్) జరగనున్నట్లు మెడ్‌టెక్ జోన్ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సదస్సుకు 194 దేశాల నుంచి 2వేల మంది ప్రతినిధులు వచ్చే అవకాశముందని వివరించారు. ఇప్పటికే ప్రపంచ ఆరోగ్య సంస్థ పలు వ్యాధులపై ఎన్నో సాంకేతిక పరిష్కారాలతో ముందుకొస్తోందని, ఈ సదస్సు ద్వారా మరింత ఆరోగ్యవంతమైన ప్రపంచాన్ని నిర్మించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.

# గురువులు సమాజానికి దిక్సూచి

**మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు .. పలువురు ఉపాధ్యాయులకు సత్కారాలు**

విశాఖపట్నం: గురువులకు సమాజంలో పవిత్ర స్థానం ఉందని రాష్ట్ర రహదారులు మరియు భవనాల శాఖ మంత్రి చింతకాయల అయ్యన్న పాత్రుడు పేర్కొన్నారు. బుధవారం స్థానిక జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో గురుపూజోత్సవం కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిదిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నిరంతరం నేర్చుకునే ఉపాధ్యాయులే మంచి విద్యావంతులుగా తయారౌతారని ఆయన అన్నారు.

సర్వేపల్లి రాధాకృష్ణన్ మహనీయుడని, విలువలతో కూడిన విద్యను అభ్యసించారని, వారిని ఆదర్శంగా తీసుకుని నేటి విద్యార్థినీ విద్యార్థులు విద్య పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి ముందుకు సాగాలని మంత్రి అన్నారు. 1954లో రాధాకృష్ణన్‌కు భారత రత్న అవార్డు ఇచ్చి సత్కరించారని తెలిపారు. సమాజంలో విలువలు పెరగాలంటే ఉపాధ్యాయుల పాత్ర ముఖ్యమని మంత్రి అన్నారు. అందుకు విద్యార్థులు చక్కగా విద్యనభ్యసించి ఉత్తమ సమాజాన్ని నిర్మించాలని అన్నారు.




ఈ కార్యక్రమంలో పాల్గొన్న విశాఖ జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ సమాజంలో విద్య ముఖ్యమని రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యమిస్తోందని అనేక అవకాశాలు కల్పిస్తోందని కలెక్టర్ తెలిపారు.



ఉపాధ్యాయులు నాణ్యమైన విద్యను అందించి సమాజానికి దిక్సూచిలుగా తయారు కావాలని అన్నారు. అంతకుముందు సర్వేపల్లి రాధాకృష్ణన్ విగ్రహం వద్ద ముందుగా జ్యోతి ప్రజ్వలన గావించి, పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఈ కార్యక్రమంలో జెడ్‌పి సిఇఓ రమణమూర్తి, జిల్లా విద్యాశాఖాధికారి లింగేశ్వర రెడ్డి, డిప్యూటీ డిఇఓలు, పలువురు ఉపాధ్యాయులు, అధికారులు పాల్గొన్నారు. అనంతరం 54 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు మంత్రి, కలెక్టర్ దుశ్శాలువలతో సత్కరించి మెమెంటోలు, ప్రశంసాపత్రాలు అందజేశారు.



# విద్యార్ధులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

రావులపాలెం : మండల పరిధి వెదిరేశ్వరం ఉన్నత పాఠశాల ఆవరణలో ప్రధానోపాధ్యాయులు మోహనరావు అధ్యక్షతన గురుపూజోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భముగా విశ్రాంత ప్రధానోపాధ్యాయులు కుడుపూడి నాగభూషణం మాస్టారుకు ఘన సన్మానం నిర్వహించారు. ఈ సందర్భముగా సన్మాన గ్రహీత నాగభూషణం మాస్టారు మాట్లాడుతూ విద్యార్ధులు తమ ఉపాధ్యాయుల పట్ల మర్యాదగా నడుచుకుంటూ విద్యా బుద్దులు అలవర్చుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని హితవు పలికారు.

ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నందిబాబు, ఈశ్వరరెడ్డి, ప్రసూన, అనసూయ, కరుణశ్రీ, ఎస్.వి.ఎన్.ఎస్. పద్మావతి, పి. పద్మావతి, చిన సుబ్బారావు, చిన్నమ్మి, సురేష్‌బాబు, హారిక, సీతామహాలక్ష్మి, విద్యార్ధినీ విద్యార్ధులు పాల్గొన్నారు.

# మథర్ థెరిస్సా 22వ వర్ధంతి

అనకాపల్లి .. పట్టణంలో భారత రత్న మథర్ థెరిస్సా 22వ వర్ధంతి కార్యక్రమం సర్వే జన ఐక్య వేదిక వ్యవస్ధాపకులు కోరిబిల్లి పరి, ఆద్వర్యంలో నిర్వహించారు. మెయిన్‌రోడ్‌లో ఉన్న మథర్ థెరిస్సా విగ్రహం వద్ద పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. ఈసందర్బంగా ఆమె చేసిన సేవలను కొనియాడారు. ఆమెను ప్రతీ ఒక్కరూ ఆదర్సంగా తీసుకోవాలని వక్తలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కర్రి నారాయణరావు, పి. చలపతి, కె. శివాజీ, విల్లూరి రాజేష్, వేగి త్రినాధ్, మళ్ల రామచంద్రరావు, బొడ్డేట రవి రమేష్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గంగాధర్ జన్మదిన వేడుకలు



అనకాపల్లి ... అనకాపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ అయ్యార్ గంగాధర్ జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. పార్టీ కార్యాలయంలో గంగాధర్‌కు పార్టీ కార్యకర్తలు, నాయకులు అభిమానులు పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేసారు. ముందుగా కేక్ కట్‌చేసారు. మిఠాయిలు పంపిణీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు డివి కృష్నారావు, మొగలిపల్లి సుబ్బారావు, పట్టణ పార్టీ అధ్యక్షులు బోయిన బానుమూర్తి, మండల పార్టీ అధ్యక్షులు వెలుగుల బాబూరావు, ఎగ్గాడ భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

# డెంగ్యూ రోగులను పరామర్శించిన డాక్టర్ సత్యవతి



అనకాపల్లి .... జిల్లాలో డెంగ్యూ మలేరియా జ్వరాలతో వందల సంఖ్యలో ఆస్పత్రులలో నమోదవుతున్నాయి .ప్రభుత్వం కూడా డెంగ్యూ జ్వరాల కేసులను అధికారికంగా ధ్రువీకరించింది. జిల్లా కలెక్టర్ ప్రత్యేక సమీక్షలు నిర్వహించి చర్యలు చేపట్టాలని ఆదేశించారు.కానీ అనకాపల్లి పరిసర ప్రాంతాల గ్రామాల నుంచి పెద్దాసుపత్రిగా పేరుగాంచిన అనకాపల్లి ఎన్టీఆర్ ఆస్పత్రికి జ్వరాల బారిన పడిన వారు వస్తుంటే ఆసుపత్రి సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రజల నుండి తీవ్ర విమర్శలు వెలువెత్తుతున్నాయి.అదే అదే విధంగా వివేకానంద చార్టిబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జ్వరాలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్న సంగతి విధిగతమే. ట్రస్ట్ కార్యదర్శి డాక్టర్ కాంగ్రేగుల సత్యవతి మంగళవారం నాడు కశింకోట మండలం ఎన్జిపాలెం గ్రామంలో పర్యటించారు . జ్వరాలకు గురైన వారిని పరామర్శించారు .వారు తాగుతున్న నీరును ట్యాంక్ ,బావులను పరిశీలించి నిల్వవున్న నీరు వాడటం వలన డెంగ్యూ జ్వరాలు వ్యాపించే అవకాశముందని , కరపత్రాలు వారికి అందించి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు ,సోమిరెడ్డి గోవింద్రావు కలిగెట్ల సంజీవి కలిగెట్ల మహాలక్ష్మీనాయుడు అగ్రహారపు తాతాలు కొఠారు క ృష్ణ ,తాళ్లపాలెం పిహెచ్ సి సిబ్బంది పాల్గొన్నారు పాల్గొన్నారు.

# కళా జాతాకు అనూహ్య స్పందన



అనకాపల్లి ... రాజకీయ పార్టీలు అధికారం కోసం పోటీ తప్ప విధానాలలో టీడీపీ, వైసిపి, కాంగ్రెస్, బిజేపిలకు తేడా లేదని, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి పి. మధు అన్నారు. బుధవారం నెహ్రూచౌక్ జంక్షన్‌లో వామపక్షాల ప్రత్యామ్నాయ రాజకీయ విధానాలను బలపరచాలని సిపిఎం, సిపిఐ నాయకులు ఇచ్చిన పిలుపుతో రాష్ట్రంలో ప్రత్యామ్నాయ రాజకీయాల కోసం, సిపిఎం, సిపిఐ చేపట్టిన బస్సు యాత్ర ఎర్రజెండాలతో, విప్లవ గీతాలతో విజవంతంగా జరిగింది. ఈసందర్బంగా జరిగిన సభలో మధు మాట్లాడుతూ ప్రజలు కష్టాలు పోవాలంటే కమ్యూనిష్టుల పాలనతోనే సాద్యమని అన్నారు. కాంగ్రెస్, బిజేపి, జనసేన, వైసిపి, అమలు చేస్తున్న విదానాలకు స్వస్తి చెప్పాలని, కేంద్రంలో మోడీ ప్రభుత్వం, రాష్ట్రంలో చంద్రబాబునాయుడు, నాయకత్వం వచ్చిన తర్వాత అనేక అరాచకాలు భూ కుంభకోణాలు, ఎన్నో జరుగుతున్నాయన్నారు. ఎన్నికల మెనిఫెస్టోలో ఇచ్చిన హామీలను నేటికి కూడా అమలు పరచలేకపోయారని ఆయన దుయ్యపట్టారు. ప్రభుత్వం వచ్చి నాలుగేళ్లు పూర్తి అయినా, రాష్ట్ర రాజకీయాలు బ్రష్టుపట్టాయన్నారు. అధికార ప్రధాన ప్రతిపక్ష పార్టీలు ఒకరిపై ఒకరు దుమ్మెత్తుపోసుకుంటూ ప్రజా సమస్యలను విస్మరిస్తున్నారన్నారు. యువతకు ఉపాధి కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమయ్యిందన్నారు. బాబు వస్తే జాబు వస్తాది అని నమ్మబలికి యువతను మోసం చేసిందని, రెండు లక్షల 40 వేలు ఖాళీలు ఉన్నప్పటికీ ఉద్యోగాలు బర్తీ చేయాలన్నారు. ప్రధాన ప్రతిపక్షం వైఎస్ఆర్ కాంగ్రెస్ తెలుగుదేశాలపై రాజకీయాలకు, విమర్సలకు పరిమితమయ్యిందన్నారు. హెూదా ఇవ్వకుండా, బిజేపి ద్రోహం చేసిందని, బిజేపి మతోన్మాదంతో ప్రజల మద్య చీలికలు పెడుతున్నదని, దళితులు, గిరిజనులు మైనార్టీలకు అణిచివేస్తుందని, దేశాన్ని ఆదిమ కాలంనాటికి వెనక్కితిప్పాలని, ప్రయత్నిస్తుందని అభివృద్ది పేరుతో విదేశి పెట్టుబడులకు కార్పోరేట్ కంపెనీలకు కొమ్ముకాస్తుందని, అవినీతి అంతం చేస్తానని చెప్పి పెద్దనోట్లు రద్దుతో నల్లడబ్బును తెల్లడబ్బుగా మార్చుకుని, కార్పోరేట్లకు మోడీ ప్రభుత్వం సంపద చేకూర్చుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు, జె. సత్యనారాయణమూర్తి, ఎ. బాలకృష్ణ, మాదవరావు, వైఎన్ భద్రం, మళ్ల సత్యనారాయణ, పెంటకోట శ్రీనివాసరావు, కోన లక్ష్మణ, ఎస్. అరుణ, జిల్లా నలుమూలల నుంచి వచ్చిన సిపిఐ, సిపిఎం నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చింతామణి గణపతి పందిరిరాట మహోత్సవం



విశాఖపట్నం : రైల్వే న్యూకోలనీ దరి సుబ్బలక్ష్మి నగర్‌లో వేంచేసి యున్న చింతామణి గణపతి దేవాలయంలో 28వ ఆలయ వార్షికోత్సవ సహిత గణపతి నవరాత్రి మహోత్సవాలను పురస్కరించుకొని దేవాలయం ప్రాంగణం ముందు మంగళధ్వని వేదమంత్ర పఠనముల మధ్య పందిరిరాట మహోత్సవం ఆగమ సాంప్రదాయ రీతిలో అత్యంత వైభవంగా జరిగింది.

సిరి ఫైనాన్స్ అధినేత ఆలపాటి శ్రీనివాస్ విశాలాక్షి దంపతులు పందిరిరాటలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక మహిళా మణులు పాల్గొని పందిరిరాట వేశారు. ఆలయ అర్చకులు విచ్చేసిన భక్తులందరికి తీర్ధ ప్రసాదములు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు శ్రీ సి.వి.ఎస్.ఎల్. రాజు, ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త ఎం.వి రాజశేఖర్, స్థానికులు డి.బాబురావు, మళ్ళ శ్రీనివాస్, సి.నానాజి, సి.యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

**మొదటి పేజీ తరువాయి**

# ఆకాశమే హద్దుగా ఎదగండి

తెలుగు గడ్డపై పెరగడం మనకు గర్వకారణమని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌ను విజ్ఞానాంధ్రప్రదేశ్‌గా, ఎడ్యుకేషన్ హబ్‌గా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని ముఖ్యమంత్రి వివరించారు. తాను రాష్ట్రంలో నెంబర్‌వన్ కూలీలా కష్టపడుతున్నానని, అందరం అదేస్థాయిలో శ్రమిస్తే అత్యుతమ ఫలితాలు సాధించవచ్చని చెప్పారు.తనను జీవితంలో ఎక్కువ ప్రభావితం చేసింది గురువులేనని, తనకు వారిపై అంచంచల విశ్వాసం, నమ్మకం వుందన్నారు. ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించేందుకు తాను ఎల్లప్పుడూ కృషి చేస్తానని ముఖ్యమంత్రి చెప్పారు. సమాజంలో సమస్యలకు పరిష్కారం చూపేదిగా చదువు వుండాలని ఆకాంక్ష వ్యక్తం చేసిన ముఖ్యమంత్రి ఒత్తిడి నడుమ విద్యను అభ్యసించే పరిస్థితి వుండకూడదని, ఆహ్లాదంగా-ఆనందంగా విద్యను ఆర్జించేలా చూడాలని చెప్పారు. ఉపాధ్యాయులు 24 గంటలు తరగతి గదుల్లోనే గడపకుండా ప్రకృతిని ప్రేమిస్తూ సేద తీరాలని, ఒత్తిడి తగ్గించుకోవాలని సూచించారు.

రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలకు నరేగా నిధులతో ప్రహరీ గోడలు నిర్మించడంతో సహా 2022 నాటికి అన్ని జూనియర్ కళాశాలలకు సొంత భవనాలు సిద్ధం చేయాలని సంకల్పించామని ముఖ్యమంత్రి తెలిపారు. రాష్ట్రంలో కొత్తగా మరికొన్ని ప్రభుత్వ కళాశాలలు, పాఠశాలలు ప్రారంభిస్తున్నామని, అలాగే ఉపాధ్యాయుల నియామకాలు చేపడతామని చెప్పారు. డ్రాప్ అవుట్స్ భారీగా తగ్గించగలగడం, 2014కు ముందు విద్యారంగంలో వెనుకబడిన రాష్ట్రాన్ని ప్రస్తుతం దేశంలోనే 3వ ర్యాంకులో నిలబెట్టడం ప్రభుత్వ విజయాలుగా పేర్కొన్నారు.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనూ పెద్దఎత్తున ఉపాధ్యాయ నియామకాలు చేపట్టామని, హైస్కూళ్లు కూడా సరిపడా లేని రంగారెడ్డి జిల్లాలో 200 కి పైగా ఇంజినీరింగ్ కాలేజీలు నెలకొల్పేలా చూసామని ముఖ్యమంత్రి వివరించారు. అమరావతికి ప్రముఖ విద్యాసంస్థలు తరలి వస్తున్నాయని, దేశంలో ఏ రాష్ట్ర రాజధానిలోనూ ఇన్ని విద్యాసంస్థలు లేవన్నారు.

నిత్య విద్యార్థి ముఖ్యమంత్రి చంద్రబాబు : గంటా

విద్య, విజ్ఞానం అంటే ఎంతో ఆసక్తి చూపే ముఖ్యమంత్రి గతంలో ఏ ప్రభుత్వం చేయనంతగా విద్యాభివృద్ధికి రూ. 25 వేల కోట్లు ఖర్చు పెట్టారని మానవ వనరుల శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు అన్నారు. సుదీర్ఘ రాజకీయ అనుభవం, ఎంతో జ్ఞానం వున్నా కొత్త విషయాలు నేర్చుకునేందుకు ముఖ్యమంత్రి నిత్య విద్యార్థిలా ముందుంటారని చెప్పారు.

కార్యక్రమంలో ముందుగా జ్యోతిని వెలిగించి, సర్వేపల్లి రాధాకృష్ణన్ విగ్రహానికి పూలమాల వేసి సభను ప్రారంభించిన ముఖ్యమంత్రి, చివరిగా రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారికి పురస్కారాలు ప్రదానం చేశారు.

## పీవీ సింధుకు సత్కారం

ఉపాధ్యాయ దినోత్సవ వేడుకకు హాజరైన బ్యాడ్మింటన్ క్రీడాకారిణి పీవీ సింధును సభా వేదిక ముఖ్యమంత్రి గౌరవించి, సత్కరించారు. దేశం గర్వించదగిన క్రీడాకారిణి పీవీ సింధూ ఈ కార్యక్రమానికి రావడం ఆనందంగా వుందని, ఆంధ్రప్రదేశ్‌కు ఖ్యాతిని, గౌరవాన్ని తీసుకువచ్చారని చెప్పారు. కామన్వెల్త్ క్రీడలు, వరల్డ్ చాంపియన్‌షిప్, ఆసియా క్రీడల్లో పతకాలు సాధించిన సింధుకు ముఖ్యమంత్రి అభినందనలు తెలిపారు. తాను మరిన్ని పతకాలు గెలుపొందాలని, ఒలింపిక్స్‌లో బంగారు పతకాన్ని సాధించాలని అన్నారు. పీవీ సింధు 23 ఏళ్ల వయసులోనే ఇన్ని విజయాలు సాధించడం వెనుక ఆమె ఎంతో కఠోరంగా శ్రమించారని చెప్పారు. సింధులా ఎందరినో తయారు చేయాలని ఉపాధ్యాయులను ముఖ్యమంత్రి కోరారు. తన తల్లిదండ్రులు తనకు మొదటి ఉపాధ్యాయులని, తనను ఈస్థానంలో గురువులే నిలిపారని సింధు అన్నారు. రాష్ట్రానికి, దేశానికి మరింత పేరు తెస్తానని, మీ అందరి ఆశీస్సులు కావాలని ఈ సందర్భంగా ఆమె కోరారు.

ఈ కార్యక్రమంలో మంత్రులు ప్రత్తిపాటి పుల్లారావు, నక్కా ఆనంద్ బాబు, పలువురు ప్రజా ప్రతినిధులు, విద్యాశాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ముందస్తు ఎన్నికలపై ఊహాగానాలే

జరగాల్సిన ఎన్నికలకు సంబంధించిన ప్రక్రియను తాము కొనసాగిస్తున్నామని... అందులో భాగంగానే ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై రాజకీయపార్టీలతో సమావేశం నిర్వహించినట్లు రజత్ కుమార్ తెలిపారు. రాష్ట్రానికి 84వేలకు పైగా వీవీప్యాట్, కంట్రోల్ యూనిట్లు, లక్షా 23వేల బ్యాలెట్ యూనిట్లు అవసరమని... ఈసీఐఎల్ లో అవి సిద్ధమవుతున్నాయని చెప్పారు.

## టీచింగ్ వృత్తి ఉన్నతమైనది

అందించినప్పుడే ప్రభుత్వ విద్యావ్యవస్థ మెరుగుపడుతుందని పవన్ వీడియోలో వ్యాఖ్యానించారు. దేశంలో ఐటీ, బ్యాంకు ఉద్యోగులకు జీతాలకు ఎక్కువని.. టీచర్లపై కూడా ఎక్కువ దృష్టిపెట్టాలన్నారు. టీచింగ్ వృత్తి చాలా ఉన్నతమైందన్న ఆయన.. అత్యధిక జీతాలు అందుకునే వృత్తులలో బోధన ప్రథమస్థానంలో ఉండాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలు దెబ్బతినడానికి విద్యాప్రమాణాల్లో నాణ్యత లేకపోవడమే కారణమన్నారు పవన్. తమ పార్టీ ఉచిత విద్య అందిస్తుందని చెప్పారు. లిక్కర్‌పై పెట్టుబడి పెట్టేకంటే విద్యావ్యవస్థపై పెడితే బాగుంటుందన్నారు.

# విద్యార్ధులను ఉత్తమ పౌరులుగా ఉపాధ్యాయులు తీర్చిదిద్దాలి

*- అదనపు కమిషనర్ (జనరల్) జి.వి.వి.యస్ మూర్తి*




విశాఖపట్నం, :-ఉపాధ్యాయులు విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని జివియంసి అదనపు కమిషనర్ (జనరల్) జి.వి.వి.యస్ మూర్తి పేర్కొన్నారు. స్వర్ణభారతి స్టేడియంలో నిర్వహించిన ఉపాధ్యాది నోత్సవానికి ఆయన బుధవారం ముఖ్యఅతిధిగా హాజరైనారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉపాధ్యా వృత్తి ఎంతో ఉత్కృష్టమైనదిగా పేర్కొన్నారు. యస్.యస్.సి ఫలితాలు, విద్యా విషయ అంశాలలో జివియంసిని ఉత్తమ స్ధానంలో నిలుపుతున్న ఉపాధ్యాయులను ఈ సందర్భంగా ఆయన అభినందించారు. కమిషనర్ హరినారాయణన్ నేతృత్వం, చొరవతో విద్యాభివృద్ధికి, విద్యాసంస్ధలకు చేసిన కృషిని వివరించారు. అదనపు కమిషనర్ (ఫైనాన్స్) యస్.యస్ వర్మ మాట్లాడుతూ మున్సిపల్ పాఠశాలను కార్పోరేట్ స్ధాయికి చేర్చడంతో 15 శాతం అడ్మిషన్లు పెరిగినట్లు వివరించారు. కార్యక్రమంలో డిప్యూటి ఎడ్యూకేషనల్ అధికారి బి.లక్ష్మినరస 2017-18 విద్యాసంవత్సరంలో 92.6 శాతం యస్.యస్.సి లో రిజల్ట్సు సాధించడం 39 మంది 10/10 జి.పి.ఎ సాధించడం అభినందనీయమని అందుకు ఉపాధ్యాయుల కృషే నిదర్శనంగా పేర్కొన్నారు.

కార్యక్రమంలో వివిధ ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు రవిసిద్దార్థ, యస్.వి.నాయుడు, ధనుంజయరావు, నాగేశ్వరరావు, ఏడిహెచ్ దామోదర్, వి.యస్.క్రిష్ణాకాలేజి లెక్చరర్ సుబ్రమణ్యం తదితరులు ప్రసంగించారు. శ్రీనివాసరావు కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం విశ్రాంత ఉపాధ్యాయులకు సన్మానించారు. వివిధ పాఠశాలల ఉపాధ్యాయులకు ప్రశంసా పత్రాలను అందజేశారు.

# 2019 మార్చిలోగా అమరావతి అభివృద్ధి పనులు పూర్తి

## మంత్రి నారాయణ వెల్లడి



అమరావతి: అమరావతి రాజధానిలో జరిగే పలు అభివ ృద్ధి పనులను 2019 మార్చి లోపు పూర్తి చేసి తీరుతామని మున్సిపల్ వ్యవహారాల శాఖ మంత్రి పి.నారాయణ తెలిపారు. బుధవారం ఉదయం మంత్రి నారాయణ.. సీఆర్డీఏ చైర్మన్ డి.లక్ష్మీపార్థసారథి, సీఆర్డీయే, ఏడీసీ అధికారులతో కలసి అమరావతి రాజధానిలో జరుగుతున్న రోడ్లు, భవనాల పనులను పరిశీలించారు. ముందుగా వెంకటాయపాలెం గ్రామం సీడ్ యాక్సిస్ రోడ్డు నుంచి మంత్రి తన పర్యటన మొదలు పెట్టి ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ ల నివాస గ ృహ సముదాయాలు పరిశీలించిన తర్వాత రాయపూడి లో నిర్మిస్తున్న ఆల్ ఇండియా అధికారుల నివాస గ ృహ సముదాయాలకు చేరుకుని పరిశీలించారు. అక్కడ నుంచి నేలపాడులో నిర్మిస్తున్న ఏపీఎన్జీవో గ ృహ సముదాయాలకు చేరుకుని పరిశీలించి అధికారులకు తగిన సూచనలు ఇచ్చారు. అనంతరం ఈ-6 రోడ్డు మొదటి నుంచి చివరి ప్రాంతమైన దొండపాడు చివరి వరకు పరిశీలించారు. ఉత్తరం నుంచి దక్షిణం కు 18 రోడ్లు, తూర్పు నుంచి పడమరకు 16 రోడ్డు నిర్మాణంతో కలిపి మొత్తం రాజధానిలో 34 రోడ్ల నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. దీనికి సంబంధించి మొత్తం 320 కిలోమీటర్ల లో 220 కిలోమీటర్ల రోడ్లకు సంబంధించి టెండర్లు పూర్తి అయ్యి పనులు గ్రౌండింగ్ తో వేగంగా జరుగుతున్నాయని, మిగతా రోడ్లకు సంబంధించి పనులు కూడా త్వరలోనే ప్రారంభమౌతాయన్నారు. అమరావతి రాజధాని గల 217 చ.కి.మీ లలో నిర్మిస్తున్న రోడ్ నెట్‌వర్క్‌తో పాటు స్టార్మ్ వాటర్, సివరేజ్ వాటర్, తాగు నీరు, అండర్ గ్రౌండ్ కేబుల్స్ నెట్ వర్క్, గ్యాస్ పైపు లైన్లు అన్నీ కలిపి నిర్మించటం వల్ల రోడ్ల నిర్మాణం కొంత ఆలస్యంగా జరుగుతున్నాయని లేకపోతే డిసెంబర్కే పూర్తి అయ్యేవన్నారు. అమరావతి రాజధానిని అంతర్జాతీయ నగరంగా తీర్చిదిద్దటానికి సకల సౌకర్యాలు కల్పించి ఒక ప్రపంచ స్థాయి నగరంగా గుర్తింపు తీసుకువచ్చే లక్ష్యంగా పనిచేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారని అందుకు అనుగుణంగా పనిచేస్తున్నామన్నారు. 2019 మార్చి చివరి కల్లా అన్ని రోడ్డు నిర్మాణం, భవనాల సముదాయాలను పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చేందు సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చామన్నారు. రాజధాని పనులపై విమర్చించే వారు నిర్మాణాలు పరిశీలించి సద్విమర్శలు చేస్తే ఆహ్వానిస్తామని, నిర్మాణాలలో ఇటుకలు వాడటంలేదని, షీర్ వాల్ టెక్నాలజీ సాంకేతికతో నిర్మిస్తున్నందున సిమెంట్, స్టీల్‌ను మాత్రమే వాడుతున్నామన్నారు.

రాజధానిలో పరిపాలనా నగరాన్ని 1450 ఎకరాలలో నిర్మిస్తున్నామని ఇందులో 3,867 ఫ్లాట్స్ లలో ఆల్ ఇండియా సర్వీస్ అధికారులకు 432, ఎన్జీవోస్ కు 1,995 ఫాట్స్, గ్రూపు -డి ఉద్యోగులకు 1,444 అపార్ట్ మెంట్స్ నిర్మిస్తున్నామన్నారు. ఇందులో 221 అపార్టమెంట్స్ కి మొదటి స్లాబ్స్ అయ్యిపోయాయని ఒక్కసారి స్లాబ్ అయిపోతే నెలకి 250 నుంచి 500 అపార్ట్ మెంట్స్ కి స్లాబ్స్ వేయవచ్చన్నారు. 3,867 ఫ్లాట్స్ ను 60 టవర్ల లో ఒక్కొక్క టవర్ 12 ఫ్లోర్ల లో నిర్మిస్తున్నామన్నారు. ఇప్పటికే రాజధానిలో మేజర్ రోడ్డు పనులు 50 శాతం వరకు పూర్తి అయ్యాయన్నారు. రెండు నెలలు పాటు వర్షాకాలంలో పనులు స్లో అవుతున్నాయని అందుకే పనుల పురోగతిని అనుకున్న విధంగా వెళ్లేవిధంగా చేయటానికే ప్రతి వారం సమీక్షిస్తున్నానన్నారు. రాజధాని ప్రాంతంలో గజిటెడ్, నాన్ గజిటెడ్ ఉద్యోగులకు, ఎమ్మెల్యేలకు 3,867 క్వార్టర్స్ ను నిర్మిస్తున్నామని అవి వచ్చే ఏడాది మార్చిలోపు పూర్తవుతాయన్నారు. అమరావతి రాజధాని పనులు పురోగతి ఆగకుండా ఉండాలనే ఉద్దేశ్యంతో స్టాకు మార్కెట్ నుంచి రెండు వేల కోట్ల రూపాయలు సేకరణే ధ్యేయంగా పెట్టుకున్నామన్నారు. అదే రూ.10వేల కోట్లు బ్యాంకుల నుంచి సేకరించాలంటే రూ.2 వేల కోట్లు మ్యాచింగు గ్రాంటుగా ఉంచాల్సి ఉంటుందని అసలే లోటు బడ్జెట్టు ఉన్న కాలంలో ఇది సాధ్యం కాదన్నారు. అమరావతి రాజధానిలో నెలలోపు ల్యాండ్ అక్విజిషన్ పూర్తి చేయనున్నామని ఇందుకు సంబంధించి గుంటూరు జాయింట్ కలెక్టర్ ధ ృష్టి సారించారన్నారు.

# విజయభాను సంపాదకీయం

## ప్రగతి నివేదిక

రాష్ట్ర రాజధాని హైదరాబాద్ శివారులోని కొంగరకలాన్‌లో టీఆర్ఎస్ నిర్వహించిన ప్రగతి నివేదన సభ అపూర్వమైనది. తెలంగాణ సాధించుకొని, నాలుగేండ్లలోనే దేశంలో ఎక్కడా కనీవిని ఎరుగనిరీతిలో సర్వతోముఖాభివృద్ధిని సాధించిన తీరును ప్రజలకు చెప్పడానికి నిర్వహించిన సభ ఇది. ప్రగతి నివేదిక అని టీఆర్ఎస్ వినమ్రంగా చెప్పుకుంటున్నప్పటికీ, ఇదొక విజయోత్సవ సభ. తెలంగాణను సాధించిన పార్టీ, అధికారానికి వచ్చి నాలుగేండ్ల పాటు మనదైన పాలన అందించిన తీరు చెప్పుకోవడానికే గర్వంగా ఉంది. ఉద్యమ నేత అయిన కేసీఆర్ ముఖ్యమంత్రిగా పాలనాపగ్గాలు చేపట్టి నాలుగేండ్ల పాటు అందించిన సమర్థవంతమైన, జనరంజక పాలనను పొరుగు రాష్ట్ర ప్రజలు కూడా మెచ్చుకుంటున్నారు. మాకు కూడా ఇటువంటి నాయకుడు ఉంటే బాగుండునని బహిరంగంగానే అంటున్నారు. టీఆర్ఎస్ పాలన ఐదవ ఏట అడుగుపెట్టిన నేపథ్యంలో, ప్రజాస్వామిక లాంఛనాన్ని పాటించాలనే గొప్ప భావనతో, ముఖ్యమంత్రి కేసీఆర్ స్వయంగా లక్షలాదిమంది సభికులను, టీవీల ద్వారా కోట్లాదిమంది ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తూ, తాను నాలుగేండ్లలో అందించిన సత్పరిపాలనను ప్రజలకు నివేదించారు. వచ్చే ఎన్నికల్లో కూడా తమను ఆశీర్వదించాలని కోరారు. టీఆర్ఎస్‌కు తెలంగా ణ ప్రజలే అధిష్ఠానం. జాతీయపార్టీల నాయకులు ఢిల్లీ పెద్దలు గిరిగీస్తే దాటరు. కొన్ని పార్టీలకు ఇరుగుపొరుగు రాష్ట్రాల్లో అధిష్ఠానాలుంటాయి. వారి ప్రయోజనాలు నెరవేర్చడం తప్ప, మన ప్రజల ఆకాంక్షలతో వారికి పట్టింపు ఉండదు. కానీ టీఆర్ఎస్ తమ అధిష్ఠానవర్గమైన తెలంగాణ ప్రజలముందు ప్రగతి నివేదన జరిపి ప్రజాస్వామ్య సంప్రదాయాన్ని నెలకొల్పింది. మా ప్రజ లే మాకు దేవుళ్లని చాటిచెప్పింది. ప్రగతి నివేదన సభా వేదికపై నుంచి ముఖ్యమంత్రి కేసీఆర్ చెప్పినట్టు- మరే పార్టీ అయినా అధికారంలో ఉంటే మన రాష్ట్రంలో కొత్త జోన ల్ విధానాన్ని సాధించి పెట్టేదా? మనోవేగంతో ప్రాజెక్టులను నిర్మిస్తూ, మన వాటా జలాలను మన పొలాలకు మళ్ళించడం కేసీఆర్ వల్లనే సాధ్యం. మన ప్రజల కష్టాలు తెలుసు కనుకనే, మన ప్రజల కన్నీళ్ళు తుడువాలనే ఆర్తి ఉన్నది కనుకనే కోట్లాది రూపాయలతో వందలాది అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారు. ఇంటికి పెద్ద కొడుకై సకల జనులకు సకల సౌకర్యాలు కల్పిస్తూనే, అభివృద్ధి గమనంలో రాష్ట్రా న్ని దేశంలోనే అగ్రస్థానంలో నిలబెట్టారు. ఇత ర పార్టీలు అధికారంలో ఉన్నప్పుడు ఏమి జరిగిందో అందరికీ తెలిసిందే. నిజాం కాలంలో వేసిన రైలు మార్గాలు తప్ప కొత్తవి సాధించలేని బలహీనత ఇతర పార్టీల నాయకులది. మన వాటా జలాలు మన పొలాలకు మళ్లించలేని దుస్థితి వారిది. ఢిల్లీ పెద్దలు కనీసం కలుసుకోవడానికి కూడా సమయం కేటాయించకపోవడంతో, తల వేలాడేసుకొని తిరిగి వచ్చిన ఘనత ఇతర పార్టీల నాయకులది. ఇక వీళ్ళు రాష్ట్రాన్నెట్లా అభివృద్ధి చేస్తారు? వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో ఏ పార్టీకి మెజార్టీ రాదనేది స్పష్టం. కాంగ్రెస్‌ను చూడబోతే గత ఎన్నికల్లో ప్రతిపక్ష హోదా కూడా దక్కించుకోలేకపోయింది. ఈసారి కూడా మెజార్టీ దరిదాపులకు కూడా వెళ్ళే పరిస్థితి లేదు. అందుకే ఎన్నికల ముందు బీజేపీ వ్యతిరేక ఫ్రంట్ ఏర్పాటుకోసం ఆరాటపడుతున్నది. కానీ రాహుల్‌గాంధీని ప్రధాని అభ్యర్థిగా చెప్పుకుం టే ఓట్లు రావని మిగతా రాజకీయపక్షాలు దూరం జరుగుతున్నాయి. ఇక బీజేపీ పరిస్థితేమీ చక్క గా లేదు. సొంత బలం చూస్తే లోక్‌సభలో ఇప్పుడున్నదే బొటాబొటి. మళ్ళా ఈ మాత్రం సీట్లు వస్తాయనే పరిస్థితి లేదు. ఉప ఎన్నికల ఫలితాలు ఇందుకు సూచన. శివసేన వంటి మిత్రపక్షా లు కొన్ని ఇప్పటికే దూరమయ్యాయి. జాతీయపార్టీలు బలపడే కొద్దీ ప్రాంతీయ పార్టీలను అణిచివేస్తాయనే అనుభవాలు అనేకం ఉన్నాయి. జాతీయ పార్టీలను గెలిపించవలసిన అవసరం ప్రజలకు లేదు. వాటిని పల్లకిలో కూచోపెట్టి మోయవలసిన అవసరం ప్రాంతీయ పార్టీలకు అంతకన్నా లేదు. దేశమంతటా విస్తరించి ఉన్న ప్రాంతీయ పార్టీలు తమ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చుకోవడానికి ఏకతాటిపైకి వచ్చి ఢిల్లీలో సమిష్టి పాలన సాగించాలనే భావన బలపడుతున్నది. ఈ విషయంలో ముఖ్యమంత్రి కేసీఆర్ క్రియాశీలపాత్ర పోషించడం మనందరికి గర్వకారణం. మన తెలంగాణ ప్రజలు కూడా కాంగ్రెస్ నాయకులనో, బీజేపీ నాయకులనో ఎన్నుకుంటే ఫలితం ఉండదు. వారు తమ అధిష్ఠానం ముం దు మన ఆకాంక్షలను వినిపించలేరు. వారు అధిష్ఠానం ముందు సాగిలపడి సాధించేదేమీ లేదని ఇప్పటికి ఎన్నోసార్లు తెలిసిపోయింది.

# సమాజాభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం

## సెంచూరియన్ యూనివర్శిటీ వీసీ జిఎస్ఎన్.రాజు



విశాఖపట్నం: సమాజాభివృద్ధిలో ఉపాధ్యాయులు పాత్ర కీలకమై నదని వారు విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దితేనే మంచి సమాజం ఏర్పడుతుందని సెంచూరియన్ యూనివర్శిటీ జిఎస్ఎన్ రాజు అన్నారు. ఈనెల 7,8,9 తేదీల్లో నగరంలోని స్వర్ణభారతి ఇండోర్ స్టేడియంలో నిర్వహించే 5వ జపాన్ షోటోకాన్ కరాటే కనిన్‌జుకు జాతీయస్థాయి కరాటే ఛాంపియన్‌షిప్ 2018 కరాటే పోటీలు ఎంపిక బుధవారం తోటగరువు ఎర్నిమాంబ అమ్మవారి దేవాలయ ఆవరణలో నిర్వహిస్తారు. ఇందులో బాల బాలికలు 16మంది కాటా, కుమిటీ విభాగాలలో తలపడుతున్నట్లు (బూసిల్లి మార్షల్ ఆర్ట్స్ కరాటే అసోసియేషన్ అధ్యక్షుడు, బుడోకాన్ కరాటే అసోసియేషన్ ఎపి అధ్యక్షుడు కె.చిన్నారావు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా సెంచూరియన్ యూనివర్శిటీ వీసీ జిఎస్ఎన్.రాజు పాల్గొని కరాటే క్రీడాకారులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లి, తండ్రి, గురువు దైవమంటారు. జన్మనిచ్చిన తల్లిదండ్రులు తర్వాత స్థానం గురువుదేనని అన్నారు. విద్యార్థులు, క్రీడాకారులు ఉన్నత విజయాలకు చేరాలంటే గురువుల పాత్ర ముఖ్యమైనదని అన్నారు.

సర్వేపల్లి రాధాకృష్ణన్, ఎపిజె అబ్దుల్ కలాంను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకుని ఉన్నత శిఖరాలకు ఎదగాలన్నారు. బాల బాలికలకు ఆత్మ సంరక్షణకుకరాటే ఎంతగానో దోహదపడుతుందని, ఆత్మరక్షణతో పాటు క్రీడలను తల్లిదండ్రులు ప్రోత్సహించాలన్నారు. ఈ సందర్భంగా జిఎస్ఎన్.రాజు కరాటే కోచ్, క్రీడా కారులు మరియు వారి తల్లిదండ్రులు, బుడుమూరి గోవింద ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బుడుమూరి గోవింద, బ్రూస్‌లీ మార్షల్ ఆర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కె.చిన్నారావు, ఎన్.నాగలక్ష్మణ్‌రెడ్డి, బి.దుర్గ ప్రసాద్, సిహెచ్.శంకర్, వైభవ గోపాల్, గౌరిప్రియ తదితరులు పాల్గొన్నారు.



నేషనల్ కరాటే ఛాంపియన్‌షిప్ 2018కు ఎంపికైన సి.హెచ్.మనోజ్ యాదవ్

# పోలీసు వెల్ఫేర్ పెట్రోల్ స్టేషన్ ప్రారంభం

చోడవరం : జిల్లా పోలీసులు భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ వారి సౌజన్యంతో చోడవరం పోలీస్‌స్టేషన్ దగ్గర (చోడవరం మెయిన్‌రోడ్డులో) పోలీసు వెల్ఫేర్ పెట్రోల్ స్టేషన్‌ను నూతనంగా నిర్మించారు. ఈ పెట్రోల్ స్టేషన్‌ను బుధవారం ఐపిఎస్ డిఐజి సి.హెచ్.శ్రీకాంత్ ప్రారంభోత్సవం చేశారు. ఈ పెట్రోల్ బంక్ జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో పనిచేస్తుందని, దీనిని స్థానిక ప్రజలు, జిల్లా పోలీసులు వినియోగించుకోవచ్చని తెలిపారు. విశాఖపట్నం జిల్లా ఎస్పి రాహుల్‌దేవ్‌శర్మ





మాట్లాడుతూ పెట్రోల్ స్టేషన్ ఏర్పాటుకు అనుమతించిన రాష్ట్ర డిజిపి ఆర్.పి.ఠాకూర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. పెట్రోల్‌స్టేషన్ ద్వారా వచ్చే ఆదాయాన్ని జిల్లా పోలీసుల సంక్షేమానికి ఉపయోగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో విశాఖపట్నం రేంజ్ డిఐజి ఐశ్వర్య రస్తోగి, కె.వి.రమణ, ఎస్ఎస్.శేఖర్, ఎం.శ్రీనివాసరావు, పి.నాగేశ్వరరావు, ఎం.వెంకటరమణ, రిజర్వు ఇన్‌స్పెక్టర్ తదితరులు, భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



అల్లిపురం కెఎన్‌ఆర్ ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి కంటి అద్దాలను బుధవారం ట్రస్టు ఛైర్మన్ కందుల నాగరాజు చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు నళినీదేవి, స్వాతి, బధ్రీనాథ్, కేధార్‌నాధ్, కె.రాంజీ, కందుల భాస్కరరావు, సుప్రియ, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# కవి సమయం

## వ్యాసుడు వర్ణించిన వేద క్రమము

బ్రహ్మ ఒకనాదం పుట్టింది మొట్టమొదటిగా. నాదాన్ని ఉపాసించడం వల్ల యోగుల పాపాలు తొలుగుతాయి. ముక్తి పొందుతారు. ఆ నాదంతో ఓంకారం పుట్టింది. ఆ ఓంకార నాదమే సర్వమంత్రాలకు, ఉపనిషత్తులకు మూలభూతం. ఓంకారానికి మూడు గుణాలుంటాయి. అదే అకార, ఉకార, మకారాలు. మూడు వర్ణాల రూపం అదే. బ్రహ్మ ఆ ప్రణవం నుండి స్వరం, అంతస్థం, ఉష్మం అనే మూడు లక్షణాలతో అక్షర సమామ్నాయాన్ని కల్పించాడు. వాటి సహాయంతో బ్రహ్మ తన నాలుగు ముఖముల నుండి నాలుగు వేదాలు సృష్టించాడు.

తరువాత బ్రహ్మ ఉపదేశించిన రీతిగా బ్రహ్మవాదులు (బ్రహ్మపుత్రులు) వేదాలను నేర్చుకుని అదే క్రమంలో వారు కూడ తమ శిష్యగణానికి బోధించారు. యీ విధంగా ప్రతి యుగంలను వేదాలు సమగ్రంగా మహర్షులచే అభ్యసించబడ్డాయి. వేదాల చదవలేనివారికి సహాయంగా ద్వాపర యుగంలో మొదట్లో సత్యవతికి పరాశరమహర్షికి భగవంతుడు కొడుకై పుట్టాడు.

...సశేషం...

...కవితా రచన
స్వామి అప్పాజి భగవాన్
సెల్ నెం: 98486 44336

# పంచాంగం

మాసం : శ్రావణ ; తిథి : ఏకాదశి ఉ.9.12; పునర్వసు మ.1.28; రా.వ.8.54ల 10.23.

గురువారం 06-09 -2018

**మేషం** : ప్రవేట్ ఫైనాన్సులో మదుపు, వ్యక్తులకు రుణం ఇవ్వటం క్షేమం కాదు. మీ ఆలోచనలు, పథకాలు కార్యరూపం దాల్చుతాయి. భాగస్వామిక చర్చలు, సంప్రదింపులకు అనుకూలం. స్త్రీలకు ఆరోగ్యం పట్ల శ్రద్ధ అవసరం. శాస్త్ర రంగాల వారికి పరిశోధనలు, ప్రయోగాలకు మంచి గుర్తింపు లభిస్తుంది. మీ వాహనం, విలువైన వస్తువులు జాగ్రత్త. గృహ నిర్మాణాలు, మరమ్మతులకు అనుకూలం.

**వృషభం** : విద్యార్థులు మానసికంగా స్థిమితపడతారు.ఉద్యోగస్తులు సమర్థంగా పనిచేసి పై అధికారులను మెప్పిస్తారు. ఒక కార్యం నిమిత్తం ఆకస్మికంగా ప్రయాణం చేస్తారు. స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల వారికి పురోభివృద్ధి కానవస్తుంది.

**మిథునం** :ఎల్ఐసి, పోస్టల్ ఏజెంట్లు, రిప్రజెంటేటివ్‌లు టార్గెట్‌లను అధిగమిస్తారు. ఉపాధ్యాయులకు, రిప్రజెంటేటివ్‌లకు సదవకాశాలు లభిస్తాయి. స్త్రీలకు ఆరోగ్యంలో అధికమైన జాగ్రత్త అవసరం.

**కర్కాటకం** : స్థిరాస్తుల అమ్మకానికై చేయు యత్నాలు వాయిదాపడతాయి. ఉద్యోగస్తులకు అధికారులతో అప్రమత్తత అవసరం. విద్యార్థులకు మిత్ర బృందాలు, వ్యాపకాలు అధికం కాగలవు. దీర్ఘ కాలికంగా వేధిస్తున్న సమస్యలు పరిష్కారమవుతాయి. అంతగా పరిచయం లేని వ్యక్తులకు దూరంగా ఉండటం మంచిది.

**సింహం** : విద్యార్థులు మానసికంగా స్థిమితపడతారు. దంపతులకు ఏ విషయంలోను పొత్తు కుదరదు. వృత్తి వ్యాపా రాలు ప్రోత్సాహకరంగా సాగుతాయి. గృహమార్పు యత్నం అనుకూలిస్తుంది. స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల వారికి పురోభివృద్ధి కాన వస్తుంది.

**కన్య** : ధనసహాయం చేసే విషయంలో అప్రమత్తత అవసరం. దైవ దర్శనాలలో ఇబ్బందులను ఎదుర్కొంటారు. ఉద్యోగస్తులు ఓర్పు, నేర్పుతో విజయాన్ని సాధించగలరు. మధ్యవర్తిత్వం వహించటం వల్ల మాటపడక తప్పదు. మార్కెటింగ్ రంగాల్లో ఒత్తిడి పెరుగుతుంది. పాత వస్తువుల వల్ల ఇబ్బం దులు తలెత్తుతాయి.

**తుల** : నిరుద్యోగులు చేపట్టిన ఉపాధి పథకాల్లో నిల దొక్కు కుంటారు. జీవితభాగస్వామి ద్వారా ఆర్థిక లాభం పొందుతారు. చిన్నతరహా పరిశ్రమలు, చిరు వ్యాపారులకు సామాన్యం. ప్రముఖుల కలయిక వల్ల ఆశించిన ఫలితం ఉంటుంది. నిర్మాణ పనుల్లో కాంట్రాక్టర్లు, బిల్డర్లకు స్వీయ పర్యవేక్షణ ముఖ్యం.

**వృశ్చికం** : దీర్ఘకాలిక రుణాలు తీరుస్తారు. మీ ఆంతరంగిక విషయాలు గోప్యంగా ఉంచండి. ప్రేమికుల అత్యుత్సాహం అనర్థాలకు దారి తీస్తుంది. రావలసిన ధనం వసూలు కావటంతో మీ ఆలోచనలు పలు విధాలుగా ఉంటాయి. కొంతమంది మీ నుంచి ధనం లేక ఇతర్రతా సహాయం ఆర్థిస్తారు. ముఖ్యుల రాకపోకలు అధికం అవుతాయి.

**ధనుస్సు** : వృత్తి వ్యాపారులకు అన్నివిధాలా అనుకూలం. కీలకమైన సమస్యలు పరిష్కారం కావటంతో మీలో కొత్త ఉత్సాహం కనిపిస్తుంది. కుటుంబీకుల కోరికలు తీరుస్తారు. చేపట్టిన పనులు ఆశించినంత చురుకుగా సాగవు. భాగస్వామిక చర్చల్లో మీ అభిప్రాయాలకు ఆమోదం లభిస్తుంది. ఉద్యోగస్తులు కొత్త బాధ్యతలు స్వీకరిస్తారు.

**మకరం** : ఒక కార్యం నిమిత్తం ప్రయా ణం చేస్తారు. పత్రికా సంస్థల లోని వారికి ఊహించని సమస్యలెదురవుతాయి. దంప తుల మధ్య చిన్న చిన్న కలహాలు, చికాకులు తప్పవు. కోర్టు వ్యవహారాల్లో కొంత పురోగతి కనిపిస్తుంది. డాక్టర్లు అరుదైన చికిత్సలు విజయవంతంగా పూర్తిచేస్తారు. సభలు, సమావేశాల్లో చురుకుగా పాల్గొంటారు.

**కుంభం** : దీర్ఘకాలిక రుణాలు తీరుస్తారు. మీ ఆంతరంగిక విషయాలు గోప్యంగా ఉంచండి. ప్రేమికుల అత్యుత్సాహం అనర్థాలకు దారి తీస్తుంది. రావలసిన ధనం వసూలు కావటంతో మీ ఆలోచనలు పలు విధాలుగా ఉంటాయి.

**మీనం** : విద్యార్థులు మానసికంగా స్థిమితపడతారు. దంపతులకు ఏ విషయం

# సాయిబాబా చిన్న కథలు



## 'అమృతస్య పుత్రః'

అదే నిజమైన త్యాగము. త్యాగము వలన వైరాగ్యము, వైరాగ్యము వలన యోగము" అని బోధిస్తూ, అతనిని ఆలింగనం చేసుకున్నాడు." కానీ ఆ వ్యక్తి వణికి పోతూ వున్నాడు. భయం. ఆనందం అతనిలో కలుగుతున్నది. "స్వామీ! నా పాపములు మిమ్ములను అంట కుండుగాక" అని అన్నాడు అతడు.

చైతన్యుడు అతనిని అమాయకత్వమునకు నవ్వుతూ "అమాయకుడా? ఇక్కడ నీవు, నేను ఒకటే. ఇదిగో నామమును ఉపదేశిస్తున్నాను" అని చెవిలో ఏదో నామమును పలికాడు. చైతన్యుడు పలికిన నామము ఆ వ్యక్తి హృదయాల్ని సూటిగా తాకింది. ఆ క్షణములోనే అతనిలో పరివర్తన కలిగింది. ఆనందంతో "స్వామీ! నావంటి భాగ్యశాలి ఎవరూ ఉండరు. నేను పతితుడను కాను. పావనుడను. నన్ను ఇంత కాలము అంటుకుని వున్న దేహభ్రాంతి యీ క్షణము నుండి నన్ను వీడినది. "నేను నేనే" అని తెలుసు కున్నాను. నేను అమృత పుత్రుడను" అని చైతన్యునితో పలికాడు.

## పునరపి జననం

బలిచక్రవర్తి యొక్క కుమార్తె రత్నమాల బలిచక్రవర్తిని దానము అడిగే నిమిత్తము వచ్చిన వామనమూర్తిని చూచింది. దివ్యతేజస్సుతో, ముద్దులొలుకు మోముగల ఆ వటువును చూసి "ఆహా! ఎవరీ సుందరమూర్తి! మహా తేజోవంతుడుగా ఉంటున్నాడు. సమస్త కళలు ఇతని యందు మూర్తీభవించి యున్నవి. షోడశకళలతో వెలిగిపోతున్న ఈ బాలుడే నాకు పుత్రుడుగా జన్మించి వుంటే ఎంత బాగుండేది. అంతటి అదృష్టము కలుగుట సాధ్యమా! ఆ బాలునికి ప్రేమతో పాలిచ్చి లాలించి పాలించే భాగ్యము వుండేది కదా!" అని అనేక విధములుగా భావన చేసింది. అట్లు ఊహాలోకంలో పారవశ్యముతో మునిగి వున్నప్పుడు ఆమె వామనుడు తన తండ్రికి ఏమి అడిగినాడో, తన తండ్రి ఏమి యిస్తున్నాడో, అసలు అక్కడ ఏమి జరుగుతుందో గుర్తించలేదు. కొంత సేపటికి ఆమె కన్నులు తెరచి చూచేటప్పటికి తాను చూచిన దృశ్యము సహించలేకపోయింది. తన తండ్రి తలపై వామనుడు పాదము పెట్టి అణగద్రొక్కడం జరిగింది. రత్న మాలకు పట్టరానంత కోపము వచ్చింది. చిందులు త్రొక్కుతూ "నా తండ్రి శిరస్సుపై ఒక బీద బ్రాహ్మణుడు కాలు పెట్టి పాతాళమునకు అణగద్రొక్కుటయా!" అని ఆవేశముతో లేచింది. ఆమెలోని రాక్షసత్వం పైకి ఉబికింది. వామనుని చంపాలని ప్రయత్నించింది. బలిచక్రవర్తి సమయస్ఫూర్తితో ఆమెను సమాధానపరిచాడు. ఒక నిముషంలో ప్రేమ, మరొక నిముషంలో ద్వేషం ఈ రెండు పరస్పర వైరుధ్య ఉద్వేగాలకు గురి అయింది ఆమె. వామనునికి పాలివ్వాలని ఒక కోరిక.

...సశేషం

# సంకీర్తన






# ప్రజల భాగస్వామ్యంతోనే డెంగ్యూ నియంత్రణ సాధ్యం

**- పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంపై ప్రతి ఒక్కరూ శ్రద్ధ చూపాలి - టైర్లు, తాగేసిన కొబ్బరిబొండాలు, నీటి నిల్వలు ఇళ్ల పరిసరాల్లో లేకుండా జాగ్రత్తపడాలి**

**- జివియంసిలోని 33 హాట్ స్పాట్ ఏరియాల్లో యుద్ధప్రాతిపదికన పారిశుధ్య కార్యక్రమాలు**

**- జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్**

విశాఖపట్నం: ప్రజల సహకారం, భాగస్వామ్యంతోనే డెంగ్యూ జ్వరాల నియంత్రణ సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ పేర్కొన్నారు. ఇళ్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ దోమలవ్యాప్తిని నియంత్రించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన కోరారు. జివియంసి పరిధిలో గల 5,4 వార్డుల్లోని మారికవలస రాజీవ్ గృహకల్ప కాలనీ, పిఎం.పాలెం ఆర్‌హెచ్ కాలనీలో బుధవారం కలెక్టర్ విస్తృతంగా పర్యటించి పారిశుధ్య, ఆరోగ్య పరిస్థితులను పరిశీలించారు. తొలుత రాజీవ్‌గృహకల్ప కాలనీలో కలెక్టర్ పర్యటిస్తూ మురుగునీటి కాలువల్లో చెత్తాచెదారం పేరుకుపోవడాన్ని గమనించి, కాలువల్లో వెంటనే పూడిక తీసి శుభ్రం చేయాలని జివియంసి అధికారులను ఆదేశించారు. దోమల నియంత్రణకు, డెంగ్యూ జ్వరాల వ్యాప్తికి తీసుకోవల్సిన ముందస్తు జాగ్రత్తలను తెలిపే కరపత్రాలను వారికి అందజేస్తూ దోమల నియంత్రణకు సహకరించాలని కోరారు.

ఈ సందర్భంగా కలెక్టర్ పాత్రికేయులతో మాట్లాడుతూ జివియంసి పరిధిలో జ్వరాల నియంత్రణకు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే దోమల వ్యాప్తిని సమూలంగా నియంత్రించవచ్చుని, తద్వారా జ్వరాల వ్యాప్తిని కూడా నియంత్రించవచ్చని ఆయన తెలిపారు. పారిశుధ్య పనులను మెరుగుపర్చేందుకు జివియంసి చేస్తున్న కృషికి ప్రజలు కూడా తమ సహాయ సహకారాలను అందించాలని కోరారు. ఈ పర్యటనలో జోనల్ కమిషనర్ సన్యాసి నాయుడు, జోన్-1 డెంగ్యూ నియంత్రణా నోడల్ అధికారి సోమన్నారాయణ, డా.ఆర్.రమేష్, మణి తదితరులతో పాటు పలువురు అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



## ఆఫ్‌లైనులో ప్రత్యేక రిజర్వేషన్ నెంబర్లు కొరకు ఎదురుచూసే వారికి శుభవార్త

విశాఖపట్నం : ఆఫ్‌లైనులో రిజర్వేషన్ నెంబర్లు లిమిట్ 1000 నుండి 10000లకు పెంచడం గురించి, ప్రత్యేక నెంబర్లు కొరకు ఎదురుచూసే వారికి శుభవార్త. ఇప్పటివరకు కావలసిన వాహనము నెంబరు రిజర్వేషన్ చేసుకొనుటకు ఆఫ్‌లైనులో 1000 నెంబర్లు వరకు లిమిట్ అనేది ఉన్నది. కాని ఇప్పుడు రవాణాశాఖ ఆఫ్‌లైనులో 1000 నెంబర్లు వరకు రిజర్వేషన్ లిమిట్ తీసివేసి 10000 నెంబర్లు వరకు కూడా నెంబరు వరకు కూడా నెంబరు రిజర్వేషన్ చేసుకొనే వెసులుబాటు కల్పించింది. కాబట్టి ఆఫ్‌లైను తాత్కాలిక రిజిస్ట్రేషన్లు కలిగి వున్నవారందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మీ వాహనమునకు పర్మినెంట్ రిజిస్ట్రేషను చేసుకోవలసినదిగా తెలియజేయడమైనది. విశాఖపట్నం ఏపి31 ఇఎఫ్ 3850 నుండి 9999వరకు, అనకాపల్లి ఏపి31ఇఎల్ 0430 నుండి 9999 వరకు, గాజువాక ఏపి 31 డికె 5900 నుండి 9999 వరకు సీరిసులు అందుబాటులో వున్నవి. ఈ అవకాశం విశాఖపట్నం, గాజువాక, అనకాపల్లి కార్యాలయాలలో వాహనము పర్మినెంట్ రిజిస్ట్రేషను కొరకు సంప్రదించవచ్చునని తెలియజేయడమైనది.

## వైయస్‌ఆర్‌సీపీ ఆధ్వర్యంలో గురు పూజోత్సవ వేడుకలు



విశాఖపట్నం : గురుపూజోత్సవం సందర్భంగా బుధవారం జీవీఎంసి 41 వార్డు లో ఐటి ఐ జంక్షన్ లో గల జీవీఎంసీ ఉన్నత పాఠశాలలో 41 వార్డు వై.యస్.ఆర్.సీ.ప అధ్యక్షుడు చల్లా ఈశ్వర రావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో గౌరవ అతిథి వైయస్‌ఆర్ సి పి ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కేకే రాజు పాల్గొని ముందుగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ పటానికి పూలమాలవేసి నమస్కరించారు అనంతరం ఉపాధ్యాయులకు సన్మానం చేసి పాఠశాల విద్యార్థులకు చాక్లెట్స్ పంచారు. ఈ సందర్భంగా విద్యార్థుల ఆట పాట ల ద్వారా అందరిని అలరించారు ఈ కార్యక్రమంలో 35 వార్డు అధ్యక్షుడు కటుమూరు సతీష్, 33 వార్డు అధ్యక్షుడు డి.శ్రీనివాస్,శివ చిరంజీవి, కృష్ణ, కుమార్, సిద్దు, స్తానికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## భీమిలి బీచ్‌లో విద్యార్థి మృతి



భీమునిపట్నం : భీమిలి బీచ్ లైట్ హౌస్ వద్ద పి.యం. పాలెం సాంకేతిక విద్యాపరిషత్ పాలిటెక్నిక్ కాలేజ్ లో మొదటి సంవత్సరం చదువుచున్న విద్యార్థి పరవాడ నితిన్ (16) సెలవు కారణం గా స్నేహితులతో బీచ్ కి వచ్చి నీటిలో ఆడుతుండగా మధ్యహ్నాం రెండు గంటల ప్రాంతం లో కెరటాలు ఉధృతంగా రావడంతో కాలు జారి లోపలకి కొట్టుకొని వెళ్లి పోయాడు. విద్యార్థి నర్సీపట్నం కు చెందినవాడు ఇతనికి తల్లి లక్ష్మి చెల్లి లావణ్య ఉన్నారు. పెద వాల్తేర్ లో తన మేనమామ ఇంటిలో వుండి చదువుకుంటున్నాడు. సాయత్రం నాలుగు గంటల ప్రాంతం లో విద్యార్థి మృతదేహం గాలిమేడ తీరం వద్ద తేలింది. కానిస్టేబుల్ కిరణ్ విద్యార్దులు మృతదేహం ను ఒడ్డుకు చేర్చారు. ఎస్.ఐ. వాసునాయుడు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఎమ్డీవో కార్యాలయంలో ఉపాధ్యాయ దినోత్సవం



భీమునిపట్నం : ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా స్థానిక ఎమ్డీవో కార్యాలయంలో టీడీపీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన చేసిన సేవలను కొనియాడారు. అంతేకాకుండా ప్రతీ విద్యార్థులు గురువులను పూజించాలని అన్నారు. గురువులు దైవం తో సమానమని తెలిపారు. మనజీవితానికి అర్థం తెలిపి మానవత్వానికి అర్థం చెప్పేవారే గురువులని చెప్పారు. ఇంకా ఈ కార్యక్రమంలో భీమిలి ఎంపిపి యరబాల. కృష్ణవేణి అనీల్ ప్రసాద్, జడ్పీటీసీ సరగడ.అప్పారావు, రూరల్ టీడీపీ అధ్యక్షులు డి.ఎ.ఎన్ రాజు, ఎం.పి.డి.వో కె.హరిప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీచైతన్యలో సర్వేపల్లి జన్మదిన వేడుకలు

- ఉపాధ్యాయ వృత్తికి ఆదర్శప్రాయుడు సర్వేపల్లి
- ప్రిన్సిపాల్ సూర్యనారాయణమూర్తి



ప్రిన్సిపాల్ సూర్యనారాయణమూర్తిని సన్మానిస్తున్న దృశ్యం

నర్సీపట్నం : మంచి ఉపాధ్యాయుడు మంచి విద్యార్థి కలిసి పని చేస్తే మంచి వ్యవస్థ ఏర్పడుతుందని అంటున్నారు శ్రీ చైతన్య టెక్నో స్కూల్ ఉపాధ్యాయులు. స్థానిక శ్రీచైతన్య టెక్నో స్కూల్లో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదినాన్ని పురస్కరించుకొని ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ముందుగా సంస్థ ప్రిన్సిపాల్ మండ సూర్యనారాయణ మూర్తి జ్యోతి ప్రజ్వలన చేసి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలతో అలంకరించారు. అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ రాధాకృష్ణ ఇతివృత్తాంతాన్ని వివరించి ప్రతి ఉపాధ్యాయుడు ఆయన అడుగుజాడల్లో నడవాలన్నారు. అనంతరం ప్రతిభావంతులైన ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులకు విద్యార్థులు భక్తితో సత్కరించి బహుమతులు అందజశారు. సమాజాన్ని తీర్చిదిద్దగలిగేవాడు ఉపాధ్యాయుడే అని చాటి చెప్పేలా విద్యార్థులు నృత్యరూపకాన్ని ప్రదర్శించారు.

ఉపాధ్యాయులకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అంద జేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ డీన్ సంతోష్, ఇన్‌చార్జ్ సురేంద్ర, ప్రైమరీ ఇన్‌చార్జ్ మైథిలి, సత్య ప్రభ, ఉపాధ్యాయుల బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ప్రజలకు అందుబాటులో రెవెన్యూ సేవలు

నూతన తహశీల్దార్ కృష్ణమూర్తి



అచ్యుతాపురం: ప్రజలకు అందుబాటులో ఉంటూ రెవెన్యూ సేవలు అందేవిధంగా కృషి చేస్తానని నూతన తహశీల్దర్ పి.కృష్ణమూర్తి అన్నారు. విజయనగరంలో తహశీల్దార్‌గా పనిచేసిన ఆయన బదిలీపై అచ్యుతాపురం తహశీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన విజయభాను విలేకరితో మాట్లాడుతూ ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు అంకితభావంతో పనిచేస్తానన్నారు. విద్యార్థులకు కుల ధృవీకరణ పత్రాలు వెంటనే అందేవిధంగా చర్యలు చేపడతానన్నారు.

## జగన్ పాదయాత్ర చంద్రబాబు గుండెల్లో దడ పుట్టిస్తుంది

రాష్ట్ర సిఇసి సభ్యులు పైల శ్రీనువాసురావు




పరవాడ: వైసిపి అదినేత జగన్ మోహన్ రెడ్డి చేస్తున్న పాదయాత్ర ముఖ్యమంత్రి చంద్రబాబు గుండెల్లోదడపుట్టీస్తుందని మాజీ ఎమ్మెల్యే తనయుడు, వైసిపిరాష్ట సిఇసి సభ్యులైన పైల శ్రీనువాసురావు అన్నారు. అయన బుధవారము విజయభాను ప్రతినిదితోమాట్లడుతూ జగన్ ప్రజా యాత్రకు వస్తున్న ప్రజా అదారణఎంతో గోప్పదని అన్నారు. తెలుగుదేశంపార్టి అక్రమాలు అరికట్టేందుకు రోజుకు ఇరవైనాలుగు గంటలు సరిపోలేదు అని అన్నారు. పదవులుతో తనకు పనిలేదు అని, జగన్ ఎలాచెప్పితే అలానడిచికోవడమేతన కర్తవ్యముఅని అన్నారు. పెందుర్తి వైసిపిఅభ్యర్థిగెలుపు కోసముఏమి చేయ్యాలో తమకు తెలుసును అని, పెందుర్తి ఎమ్మెల్యేపదవినిజగన్ కు బహుమతిగా ఇవ్వలనేదే తమద్యేయమని చెప్పారు.జగన్ అదికారంలోనికి వస్తే అన్ని వర్గాలప్రజలుకువేలుజరుగుతుందని తెలిపారు.జగన్ గుడిలో దేవతలా పూజులు అందుకుంటూ ఉంటే చంద్రబాబు పదవికోసము పోతురాజులా బయట కాపాలాకాసే రోజులు వచ్చాయని చెప్పారు. వచ్చేఎన్నికుల్లో జగన్ ముఖ్యమంత్రి అవ్వడము ఖాయమని, దీర్ఘకాలంగావున్న సమస్యలుఅన్ని జగన్ ముఖ్యమంత్రి అయ్యాకే పరిష్కారము అవుతాయని శ్రీనువాసురావు అన్నారు.

## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



కొయ్యూరు : మండల కేంద్రంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ బోడంనాయుడ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిధిగా తహశీల్దార్ రమాదేవి, ఎండిపిఒ రహమాన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో పిల్లలకు విద్య అందించడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమన్నారు. మారుమూల ప్రాంతాల్లో విద్యార్థులు బాగా చదువుతునా్రన్నారు. ఎంపిడిఒ రహమాన్ మాట్లాడుతూ ప్రభుత్వ నిధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎంఇఒ బోడం నాయుడు మండలంలో ఉత్తమ ఉపాధ్యాయునిగా 14 మందికి సన్మానించారు. అనంతరం ఆఫీసు సిబ్బంది నలుగురిని సన్మానించారు. ఉపాధ్యాయులు ఎంఇఒ బోడంనాయుడు పూలమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సురేష్, బాబురావుతో పాటు చుట్టు పక్కల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక (సిజిఆర్ఎఫ్)



డి.ధర్మారావు

విశాఖపట్నం: ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ పరిధిలో శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, తూర్పు మరియు పశ్చిమ గోదావరి జిల్లాల విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారానికి ప్రతి నెల ప్రతి జిల్లాలోని సదస్సులు ఏర్పాటు చేస్తున్నామని విద్యుత్ వినియోగ సమస్యల పరిష్కార వేదిక (సిజిఆర్ఎఫ్) ఛైర్ పర్సన్, విశ్రాంతి జడ్జి దుంపల ధర్మారావు పేర్కొన్నారు. వినియోగదారులు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యలకు సంబంధించిన వివరాలను ఈ సదస్సులో నేరుగా పాల్గొని ఛైర్‌పర్సన్ సిజిఆర్ఎఫ్ కమిటీకి తెలియజేయవచ్చునని, అలాగే విశాఖపట్నం సీతమ్మధరాలో సిజిఆర్ఎఫ్ కార్యాలయానికి లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేయవచ్చునని తెలిపారు. వినియోగదారుల సమస్యల వివరాలను పరిశీలించి, విచారణ జరిపి తగిన న్యాయం చేస్తామని తెలిపారు. ఈ సదస్సులో ఛైర్‌పర్సన్ దుంపల ధర్మారావుతో పాటు సిజిఆర్ఎఫ్ కమిటీ సభ్యులు కె.బాలాజీ, టెక్నికల్ సభ్యులు పి.వి.రమణారావు, స్వతంత్ర్య సభ్యులు బాలాజీ ప్రసాద్ పాండే పాల్గొంటారు.

## గోదాము మరియు ఎలక్ట్రానిక్ వే బ్రిడ్జిలు ప్రారంభం

బీముని పట్టణము : ఆనందపురం మండలం గంభీరం గ్రామంలో మండల స్థాయి గోదాము మరియు ఎలక్ట్రానిక్ వే బ్రిడ్జిలను రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ చైర్మన్ చల్లా రామకృష్ణారెడ్డి తో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సృజన, ఏఎంసీ చైర్మన్ కోరాడ నాగభూషణరావు, గిడ్డంగుల డైరెక్టర్ మణి శంకర నాయుడు, ఆనందపురం ఎంపీపీ చెన్నా వరలక్ష్మి నరసింహారావు, ఆనందపురం మండల పార్టీ ప్రెసిడెంట్ బి ఆర్ బి నాయుడు, వైస్ ఎంపీపీ మీసాల సత్యనారాయణ, మాజీ జడ్పీటీసీ బమ్మిడి ఉమ సూర్యనారాయణ, డిసిసిబి డైరెక్టర్ పాండ్రంగి అప్పారావు, కాకర రమణ, జిల్లా మరియు మండల స్థాయి అధికారులు మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## పాచిపెంట పిహెచ్‌సిపై జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



విజయనగరం: గత నెలరోజులుగా ఏఏ రోగాలతో ప్రజలు బాధపడుతున్నారు..ఎంతమంది రోగులకు చికిత్స అందించారు? ఏఏ ఆసుపత్రుల్లో బాధితులు ఉన్నారో వెంటనే తెలియజేయాలని జిల్లా కలెక్టర& డా.ఎం.హరిజవ హర్‌లాల్ అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లాలోని పాచిపెంట ప్రాధిమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఏ గ్రామాలతో అయితే ప్రజలు జ్వరాలతో ఆసుపత్రికి వస్తున్నారో ఆ గ్రామాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. ప్రతి ఇటికి వెళ్ళి అవగామన కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. వి.ఆర్.ఓ, విలేజ్ కార్యదర్శిలతో కలిసి పారిశుధ్య కార్యక్రమాన్ని చేపట్టాలన్నారు. వ్యాధుల లక్షణాలను బట్టి నివారణాచర్యలు తీసుకోవాలని తెలిపారు. పాచిపెంట ప్రాధిమిక కేంద్రాన్ని, అక్కడ అన్ని గదులు పరిశీలించారు. ఆవరణలో మొక్కలు నాటాలన్నారు. ఆగష్టు 1వ తేదీ నుండి నెలాఖరు వరకు ప్రతీ రోజు ఏదో సమయంలో వర్షం పడుతన్నదున సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నాయని జిల్లా యంత్రతాంగాన్ని అప్రమత్తం చేసి అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతోందని అన్నారు. స్వచ్ఛమైన మంచినీరు అందించాలని ఆదేశించామన్నారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ పి.ఓ లక్ష్మీశ, ఆర్‌డిఓ బి.సుదర్శనదొర, పార్వతీపురం డిప్యూటి డిఎంఅండ్ హెచ్ఓ, పిహెసి. డాక్టర్ రాజశేఖర్, తహసిల్దార్, తదితర అధికారులు హాజరైయ్యారు.

## సమాజానికి దిక్సూచి ఉపాధ్యాయులే

మాజీ మంత్రి పెనుమత్స సాంబశివరాజు

విజయనగరం: సమాజానికి దిక్సూచి ఉపాధ్యాయులని మాజీ మంత్రి, వైఎస్సార్ సి.పి పిఎసి పెనుమత్ససాంబశివరాజు అన్నారు. భారతీయతత్వవేత్త, రాజనీతిజ్ఞులుసర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి ఉత్సవాలు సందర్భంగా ఉపాధ్యాయులను స్థానిక వైఎస్సా ఆర్ సిపి విజయనగర యువజన విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో టీచర్సు డే ను ఎంఎల్‌సి కోలగట్ల నివాసంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయబారిగా, భారతదేశ ప్రధామ ఉపాధ్యక్షునిగా, ఉపాధ్యాయునిగా ఎనలేని కీర్తి పొందిన జ్ఞాననిధి..ఖని రాదాకృష్ణ అని కొనియాడారు. ఉపాధ్యాయ వృత్తికి ఆయన తెచ్చిన గౌరవం నౌచికగానే టీచర్లు డేను జరుపుకుంటున్నామని అన్నారు. ఉమ్మడి రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు, ప్రముఖ న్యావాది కె.వి.ఎన్.తమ్మన్న శెట్టి మాట్లాడుతూ సమాజానికి సన్నిహిత సంబంధం కలిగిన వ్యక్తులు ఉపాధ్యాయులని, అన్ని వృత్తుల్లో పవిత్రమైనదని, సమాజానికి, విద్యార్థులకు బంగారు బాట వేస్తారని అన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయులుగా, విద్యారంగంలో విశేష కృసి చేస్తున్న డాక్టర్ స్వప్ప హైందవి, శ్రీమతి మహాభాష్యం పూర్ణిమా శంకర్, కె.సత్యారావు, బొడ్డు మురళీ మోహన కృష్ణారావు, మన్యాల శ్రీనివాసరావు, దేవులపల్లి విజయకుమార్‌లను ఘనంగా సత్కరించి , జ్ఞాపికలు అందించారు. జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షులు ఎంఎల్ఎన్‌రాజు అద్యక్షత జరిగిన ఈ సమావేశంలో పార్టీ నగర, మండల అధ్యక్షులు ఆశపువేణు, నడిపేన శ్రీనివాసరావు, రాష్ట్ర వాణిజ్య విభాగ ప్రధాన కార్యదర్శి కంటుభుక్త తవిటిరాజు, రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు జి.వి.రంగారావుజిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి కనకల ప్రసాద్, పార్టీ నాయకులు బాల బ్రహ్మారెడ్డి, అల్లు చాణుక్య, ఎన్.రవికుమార్‌రెడ్డి గురుమూర్తి ఎం.శ్రీనివాసరావు, బి.తమ్మయ్య కుమార్, నామాల సర్వేశ్వరరావు, కొసరాన రామారావు, తదితరులు పాల్గొన్నారు.

# జనసేన ఆత్మీయ సమావేశం

పెద్దాపురం : జనసేన పెద్దాపురం నియోజకవర్గ ఆత్మీయ సమావేశం మరిడమ్మ అమ్మవారి దేవస్థాన కల్యాణ మండపంలో నిర్వహించడం జరిగింది. నియోజకవర్గ కోఆర్డినేటర్ తుమ్మల రామస్వామి బాబు ఆధ్వర్యంలో 16 మందితో తాత్కాలిక తాత్కాలిక నియోజకవర్గ కార్యవర్గ సమావేశం ప్రకటించారు. ఈ కమిటీలో సామాజిక న్యాయం దృష్ట్యా అన్ని సామాజిక వర్గాల వారికి సముచిత స్థానం కల్పించినట్లు బాబు తెలిపారు. ఈ కమిటీ ఏర్పాటులో ఎం గురుదత్త ప్రసాద్, జనసేన జిల్లా కోఆర్డినేటర్ పెత్తంగి ఆదినారాయణ, జిల్లా కోఆర్డినేటర్ శెట్టిబత్తుల రాంబాబు, కోఆర్డినేటర్ కడలి ఈశ్వరి, జిల్లా మహిళా విభాగం సంగీత సాయి తదితర పెద్దలు సభాముఖంగా 16 మంది సభ్యులతో కమిటీని ప్రకటించారు.

ఈ సందర్భంగా రామస్వామి బాబు మాట్లాడుతూ ప్రజలకు న్యాయం చేసే విధంగా పవన్ కల్యాణ్ కంకణం కట్టుకున్నారని అన్నారు. రానున్న ఎన్నికల్లో జనసేన పార్టీ ప్రజలకు సేవచేసే విధంగా అధికారం ప్రసాదించి ఆశీర్వదించాలని కోరారు. ఈ సమావేశంలో అధిక సంఖ్యలో యువత పాల్గొని, కార్యక్రమాన్ని విజయవంత చేయాలని కోరారు.

# ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

పెద్దాపురం : ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా పెద్దాపురం పట్టణం మరియు గ్రామీణ ప్రాంతాలలో గల పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. అవార్డు పొందిన ఉపాధ్యాయులు, రిటైర్ అయిన ఉపాధ్యాయులకు విద్యార్థులు, పెద్దలు, రాజకీయ నాయకులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సాంస్కృతిక ఆట, పాటలతో కార్యక్రమాలను నిర్వహించారు. విద్యాప్రదాత, ఉపాధ్యాయుడిని ఎన్నడూ మరువరాదని పలువురు ప్రముఖులు సమావేశంలో ప్రసంగించారు.

## రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డులు



అన్నవరం : తూ.గో.జిల్లా ఉపాధ్యాదినోత్సవం సందర్భంగా మండల కేంద్రమైన శంఖవరం లో అన్నవరం రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఏడుగురు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులకు సన్మానం చేసి వారి యొక్క కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అన్నవరం రోటరీ క్లబ్ అధ్యక్షులు ఏం సూర్యనారాయణ(రవి మాష్టారు), సెక్రటరీ సరమర్ల. మధుబాబు సభ్యులు గంటసాల. వెంకట్, కోట్ని.సత్యప్రసాద్ పాల్గొన్నారు. ముఖ్య అతిథులుగా ఎంఇవో ఎస్వీ.రమణ, అన్నవరం దేవస్థానం ట్రస్ట్ బోర్డు మెంబర్ పర్వత.రాజబాబు, ఎండిఓ శ్రీను తదితర ఉపాద్యబృందం పాల్గొన్నారు.ఈ సందర్భంగా రోటరీ క్లబ్ ప్రెసిడెంట్,సెక్రటరీ రవి మాష్టారు,మధుబాబులు మాట్లాడుతూ సమాజానికి ఉత్తమ పౌరులను తీర్చి దిద్ది అందించేది ఉపాద్యాయులేనని తెలిపారు.

# ఇళ్ల స్థలాలకు దరఖాస్తులు స్వీకరణ



తూర్పు గోదావరి జిల్లా : కొత్తపల్లి : అమీనాబాద్ గ్రామంలో బుధవారం ఇళ్ళ స్థలాల దరఖాస్తును గ్రామ వి ఆర్ ఓ నూకాలు స్వీకరించారు.


గ్రామంలో ఎక్కువమంది మత్స్యకారులు చేనేత కార్మికులు నిరుపేదల గా ఉన్నారు వీరికి ఎప్పటినుండో ఇళ్ల స్థలాలు లేక ఇబ్బందులు పడుతున్నారు తహసిల్దార్ కార్యాలయానికి ఎన్నోసార్లు వెళ్లి మొరపెట్టుకున్నా ప్రయోజనం లేకపోయింది ఇన్నాళ్లకు తమ కల నెరవేరినందుకు హర్షం వ్యక్తం చేస్తున్నారు సర్వే నెంబర్ 57 లో సుమారు పది ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు ఇస్తామని వీఆర్వో నూకాలు తెలిపారు

# సత్యదేవుని చెంత ద్విచక్ర వాహనం మాయం

అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి సన్నిధిలో సత్యదేవుని తూర్పు రాజగోపురం ఎదురుగా పార్కింగ్ వద్ద పెట్టిన ద్విచక్ర వాహనం బుధవారం మధ్యాహ్నం భాగవతి.చక్రవర్తి అనే వ్యక్తి గ్లామర్ ద్విచక్ర వాహనంను గుర్తు తెలియని వ్యక్తులు దొంగలించడం జరిగింది. అయితే గతంలో కూడా దేవస్థానంలో కొన్ని ద్విచక్ర వాహనాలు దొంగలించడం జరిగింది.దీనికి ఎవరు కారణం? దేవస్థానం లో సెక్యూరిటీ లోపమా? అని ఆ బాధితుడు మధ్యాన్నం నుండి నిఘా కెమెరాల ఆఫీస్ లో ఎదురు చూస్తున్న అక్కడ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని బాధితుడు చక్రవర్తి తెలిపారు.అనంతరం అన్నవరం పోలీసులకు పిర్యాదు చేసినట్లు బాధితుడు తెలిపారు.

# పంతం నానాజీకి ఘన స్వాగతం

### భారీ ఊరేగింపు... మోటార్ సైకిళ్ళ ర్యాలీతో దద్దరిల్లిన కాకినాడ



కాకినాడ : జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో జనసేన పార్టీలో చేరి మొదటసారిగాకాకినాడ నగరానికి విచ్చేసిన పంతంవెంకటేశ్వరరావు( నానాజీ )కి ఆయన అభిమానులు, కార్యకర్తలుఘనస్వాగతం పలికారు.

బుధవారం కాకినాడ రూరల్ అచ్చంపేట సెంటర్లు పంతం నానాజీ అభిమానులు వేల సంఖ్యలో చేరుకొని తమ అభిమాన నాయకునికి గజమాల వేసి,పూలవర్షంకురిపించి కరతాళ ధ్వనులతో తమ అభిమాభిమానాన్నిచారు. అక్కడనుండి భారీ మోటార్ సైకిల్ ర్యాలీ నగరంలో ప్రవేశించింది కాకినాడ నగరంలో ప్రవేశించిననానాజీ గురు పూజోత్సవం సందర్భంగా జేఎన్టీయుకె వద్ద డా. సర్వే పల్లి రాధాకృష్ణ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళు లు అర్పించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఆదేశాలకు అనుగుణంగా పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. రాబోయే ఎన్నికల్లో జనసేనను అఖండ మెజార్టీతో గెలిపించడానికి తన సాయశక్తులా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

ఈ ర్యాలీలో రూరల్ నియోజకవర్గం అభిమానులుకార్యకర్తలు, తూము కృష్ణ చైతన్య. మల్లిపూడి ఈశ్వర్ తదితరులుపాల్గొన్నారు.

## విద్యార్థుల భవితవ్యం ఉపాధ్యాయుల చేతుల్లోనే



రావులపాలెం : భారతీయ ఆలోచనా దృక్పదాన్ని పాశ్చాత్య పరిభాషలో తెలిపి, అందు వివేకము, తర్కము ఇమిడి ఉన్నాయని చూపించి, భారతీయ తాత్విక చింతన ఏమాత్రం తక్కువ నిరూపించిన వ్యక్తి సర్వేపల్లి రాధాకృష్ణన్ అని ఎమ్‌పిపి కోట చెల్లయ్య అన్నారు. బుధవారం మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎమ్‌పిపి కోట చెల్లయ్య అధ్యక్షతన గురుపూజోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళి అర్పించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భముగా పలువురు మాట్లాడారు. అనంతరం ఉత్తమ ఉపాధ్యాయులను, ఉత్తమ సేవలు అందించి పదవీ విరమణ చేసిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి సాకా ప్రసన్నకుమార్, వైస్ ఎమ్‌పిపి దండు వెంకట సుబ్రహ్మణ్యవర్మ, ప్రతి పక్షనేత కుడుపూడి శ్రీనివాస్, వై. సునీత, వెలుగొట్ల పద్మావతి, ఎమ్‌పిడిఓ జి. రాజేంద్ర ప్రసాద్, ఉపాధ్యాయులు, ప్రజా ప్రతినిధులు, ఎమ్ఆర్‌సి సిబ్బంది, మండల పరిషత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఏడవ వేచన సంఘ సిఫార్సులు అమలు చేయాలి

యానాం : పుదుచ్చేరి వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ కళాశాలలో పని చేస్తున్న లెక్చరర్‌లకు ఏడవ వేచన సంఘ సిఫార్సులను ప్రభుత్వం అమలు చేయాలని కోరుతూ విద్యా శాఖ మంత్రి కమలకన్నన్ ఉన్నత విద్యా శాఖ డైరెక్టర్లకు వినతిపత్రాలను అందజేసినట్లు ఠాగూర్ ఆర్ట్స్ కళాశాల ప్రతినిధి డాక్టర్ బాల మురుగన్ తెలిపారు. ప్రభుత్వ కళాశాలల అధ్యాపకుల జాయింట్ ఏక్షన్ కమిటీ తరఫున ఇచ్చిన వినతిపత్రంలో తమకు 2016 నుంచి ఇప్పటి వరకు రావలసిన డిఏ బకాయిలు ఇచ్చేయాలని, పెండింగ్‌లో ఉన్న పదోన్నతులు గ్రేడ్ పే అమలు చేయాలని ప్రభుత్వాన్ని సమాఖ్య ప్రతినిధులు కోరినట్లు తెలిపారు.

# అగ్నిప్రమాదాల వివరణపై అవగాహన

యానాం : అగ్ని ప్రమాదాలు సంభవిస్తే ప్రాణనష్టం, ఆస్తి నష్టం విపరీతంగా ఉంటాయని సాధ్యమైనంత వరకూ అగ్ని ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు ప్రతీ ఒక్కరూ పాటించాలని యానాం అగ్నిమాపక శాఖ ఇన్‌ఛార్జి ఎన్. నాగేశ్వరరావు వివరించారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్, ప్రభుత్వ ఐటిఐ విద్యార్థులకు, జాతీయ సేవా పథకం వాలంటీర్లకు అగ్ని ప్రమాదాలు సంభవించకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు.

ఈ కార్యక్రమంలో జాతీయ సేవా పథకం సమన్వయకర్త చింతపల్లి కృష్ణ సుధాకర్, ప్రోగ్రాం ఆఫీసర్ కర్రి అరుణ కుమారి, లంకా ప్రసాద్, యేళ్ల నారాయణరావు, ఆనంద్ తదితదులు పాల్గొన్నారు.

# తృటిలో తప్పిన ప్రమాదం

తాళ్లరేవు : మండలంలో కోరంగి వద్ద 216 జాతీయ రహదారిపై ద్విచక్ర మోటారు వాహనం అదుపు తప్పి చోదకునికి స్వల్పగాయాలయ్యాయి.

ఈ ప్రమాదం నుంచి మరో ఇద్దరు బైటపడ్డారు. ఈ సంఘటన జరిగి పోలీసు స్టేషన్ ఎదురుగా సంభవించింది.

సీతారాంపురం నుంచి రొయ్యల వ్యాను కాకినాడ వైపు వెళ్తుండగా ఈ వ్యాను నుంచి వ్యర్థ నీరు రోడ్డుపై కారడంతో అటుగా వస్తున్న ద్విచక్ర వాహనదారులు జారి కింద పడ్డారు. తలకు, చేతులకు తీవ్ర గాయాలయ్యాయి. ఆ సమయంలో వెనుక నుంచి భారీ వాహనాలు

రాకపోవడంతో పెనుప్రమాదం తప్పింది. అక్కడినుంచి పోలీసులు క్షతగాత్రులకు స్థానిక ప్రభుత్వ వైద్యంతో ప్రథమ చికిత్స చేయించారు.

# గురువును దేవునిగా పూజించడం మన సాంప్రదాయం




కాకినాడ : సమాజాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దడంలో నిరంతర కృషి చేస్తున్న గురువు (ఉపాధ్యాయుడు)ని దేవునిగా పూజించడం మన భారత దేశ సాంప్రదాయమని శాసన మండలి డిప్యూటీ చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం అన్నారు.భారత తొలి రాష్ట్రపతి డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి వేడుకలను జిల్లా ప్రాధమిక విద్యాశాఖ ఆధ్వర్యంలో కాకినాడ పాతబస్‌స్టాండ్ అంబేద్కర్ భవన్‌లో నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరైన రెడ్డి సుబ్రహ్మణ్యం జ్యోతి ప్రజ్వలన చేసి డా.సర్వేపల్లి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వేడుకుల ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ 1962లోభారత తొలి రాష్ట్రపతిగా డా. రాజేంద్ర ప్రసాద్ జన్మదిన వేడుకలను ఆయన కోరికపై గురు పూజోత్సవాలుగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని అన్నారు. ఉపాధ్యాయ వృత్తి నుండి రాష్ట్రపతిగా ఎదిగిన రాజేంద్ర ప్రసాద్ పూజ్యనీయుడు అన్నారు ప్రతీ సంవత్సరం సెప్టెంబర్ 5న గురుపూజోత్సవాలు నిర్వహించి ఉపాద్యాయ లోకాన్ని గుర్తు చేసుకొని గౌరవించడం సాంప్రదాయంగా కొనసాగుతుందన్నారు.పదవీ విరమణ తర్వాత మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాంఉపాద్యాయ వృత్తిని స్వీకరించారని గుర్తు చేసారు.విద్యతోనే దేశభవిష్యత్ ఆధారపడి ఉందని గుర్తించిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యాభివృద్ధికి అనేక నిధులు కేటాయిస్తున్నాయని తెలిపారు.18వశతాబ్ధంలోనే మహిళావిద్యను జ్యోతిరావు పూలే ప్రోత్సహించారని గుర్తుచేసారు.ప్రపంచం గర్వించదగ్గ విద్యాధికుడు డా.బిఆర్ అంబేద్కర్ విద్యను ఎంతగానో ప్రోత్సహించారని అన్నారు.కుల మతాలకు అతీతంగా డా.సర్వేపల్లి జన్మదిన వేడుక గురుపూజ అభినందనీయమన్నారు.ఉపాధ్యాయులు ,ఉత్తమ పౌరులను తీర్చి దిద్దాలని సూచించారు.కలెక్టర్ కార్తికేయ మిశ్రా మాట్లాడుతూ ఉపాధ్యాయుల గౌరవం రానురాను తగ్గుతుందని ఆవేదన వ్యక్తం చేసారు.రాబోయే బాలల భవిష్యత్‌ను గుర్తుంచుకొని డా.సర్వేపల్లి జయంతి వేడుకుల సెప్టెంబరు5న జరపడం సరుగుతుందని విద్యాపరంగా తూర్పుగోదావరి జిల్లా రాష్టంలోనే ప్రధమ స్థానంలో ఉన్నందుకు గర్వంగా ఉందన్నారు.అనేక బాధ్యతలు నిర్వర్తిస్తూ విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చి దిద్దుతున్న ఉపాధ్యాయులు అభినందనీయులన్నారు.ఉపాధ్యాయుల సమస్యలు తనకు నేరుగా చెబితే వాటిపరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు.అందరు ప్రభుత్వోద్యోగులవలే తానుకూడా కంట్రిబ్యూటరీ ఫింఛన్(సిపిఎస్) బాధితుడననే జిల్లా పాలకునిగా తన అభిప్రాయాలను నేరుగా వెళ్ళడించడం సాధ్యం కాదని ఈ సమస్య పరిష్కారానికి తన వంతు సహకారం అందిచాలని డిప్యూటీ చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యాన్ని సభాముఖంగా కోరారు. విద్యార్థులను భావిపౌరులుగా తీర్చితిద్దాలని కోరారు.సభాధ్యక్షురాలు మేయర్ సుంకరపావని , డిసిఎంఎస్ చైర్మన్ కెవివిసత్యన్నారాయనరెడ్డి , జెసి2 ఇ.సత్తిబాబు తదితరులు ప్రసంగించారు.జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్.అబ్రహాం విద్యాశాఖప్రగతినివివరించారు.అనంతరంబోధనావత్తిలోవిశేషకృ

షిచేసిన 96 మంది ఉపాధ్యాయనీ ,ఉపాద్యాయులను ఉత్తమ పురస్కారాలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగు యువత అధ్యక్షుడు కటకం శెట్టి బాబి, సమాచార శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఎం.ఫ్రాన్సిస్, ఉప విద్యాశాఖ అధికారులు, విద్యాశాఖ అధికారులు ,ఉపాధ్యాయశాఖ సంఘ ప్రతినిధులు ,అవార్డు గ్రహీతలు, ఉపాధ్యాయనీ ,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మల్టీ నేషనల్ ఆసుపత్రిగా కిమ్స్ ఆసుపత్రి

### ఛైర్మన్ చైతన్యరాజు



అమలాపురం : కిమ్స్ ఆసుపత్రిని మల్టీ నేషనల్ ఆసుపత్రిగా అభివృద్ధిచేసామని, నిష్ణాతులైన వైద్యులు అరుదైన గుండె ఆపరేషన్లు, ఇతర మెట్రో నగరాల్లో తిరస్కరించిన క్రిటికల్ ఆపరేషన్లు సైతం విజయవంతంగా నిర్వహించి నూరుశాతం సక్సెస్ సాధిస్తున్నారని కిమ్స్ ఆసుపత్రి ఛైర్మన్, మాజీ ఎమ్మెల్సీ కె.వి.వి.సత్యనారాయణరాజు(చైతన్యరాజు) వెల్లడించారు. స్థానిక కిమ్స్ మెడికల్ కళాశాలలో సోమవారం ఏర్పాటుచేసిన విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎటువంటి ఆపరేషన్ అయినా నిర్వహించేందుకు అనువైన సౌకర్యాలు కిమ్స్ ఆసుపత్రిలో అందుబాటులోకి తెచ్చామని చెప్పారు. శాటిలైట్ సిటీలను మించిన సౌకర్యాలతో ఆసుపత్రిలో డాక్టర్లు, గుండె ఆపరేషన్లు నిర్వహిస్తున్నారని చెప్పారు. విజయవాడ, హైదరాబాద్‌లలో సైతం చేయలేమని తిరస్కరించిన ఆపరేషన్లు సైతం కిమ్స్‌లో శస్త్ర చికిత్సలుచేసేందుకు నిష్ణాతులైన వైద్యులు అందుబాటులో ఉన్నారని అన్నారు. డాక్టర్ ప్రశాంత్ ఆధ్వర్యంలో వైద్యుల బృందం ఎటువంటి క్రిటికల్ ఆపరేషన్లు అయినా సునాయాసంగాచేస్తున్నారని ఆయన చెప్పారు. కిమ్స్ ఎండి, ఎమ్మెల్సీ కె.రవికిరణ్‌వర్మ మాట్లాడుతూ రానున్న ఆరు నెలల్లో కిమ్స్ ఆసుపత్రిని మరింత అభివృద్ధి చేసి కిడ్నీ, బ్రెయిన్ ట్రాన్స్‌ఫ్లాంటేషన్ చేసే స్థాయికి తీసుకువెళుతున్నామని, ఖర్చుకు వెనకాడకుండా కోనసీమ ప్రజలకు అధునాతనమైన వైద్యాన్ని అతి తక్కువ ఖర్చుతో అందించాలన్నదే తమ లక్ష్యమని అన్నారు. హైదరాబాద్ మెడికల్ హబ్‌గా ఇప్పటికే ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొందిందని, అదేస్థాయికి కిమ్స్‌ను తీసుకువెళ్లడానికి తమ వైద్యులు కృషి చేస్తున్నారని చెప్పారు. కిమ్స్‌లో వైద్యం చేయించుకునే ప్రతీ రోగి తాము వైద్యం చేయించుకోవాలంటే ఇతర నగరాల్లో అందిస్తున్న వైద్యం, ఖర్చులను చూసి పరిశీలించి తరువాతే కిమ్స్‌లో వైద్యం పొందాలని ఆయన సూచించారు. విజయవాడ, గుంటూరు, ఏలూరు, రాజమండ్రిలలో వైద్య సేవలు అందించలేక చేతులేత్తేసిన చిన్నారి బాబుకు విజయవంతంగా తమ వైద్యులు డాక్టర్ ప్రశాంత్ ఆధ్వర్యంలో గుండె శస్త్ర చికిత్స చేసారని, నూరుశాతం ఆరోగ్యంతో బాలుడు ఉన్నాడని ఈ సందర్భంగా బాబును విలేఖర్ల ముందు హాజరుపరిచారు. గుండె జబ్బులకు సంబంధించి రోగులు నిర్లక్ష్యం చేయకుండా గుండె నొప్పి వచ్చిన వెంటనే ఆసుపత్రిలో చేరి వైద్యం పొందితే తక్కువ ఖర్చుతో ఎటువంటి కష్టం లేకుండా వైద్యం పొందవచ్చునని రవివర్మ సూచించారు. డాక్టర్ ప్రశాంత్ మాట్లాడుతూ ఎటువంటి లాభాపేక్ష లేకుండా మల్టీ లెవిల్ ఆసుపత్రిని నిర్వహించడం సాధారణ విషయం కాదని, కిమ్స్ ఛైర్మన్, ఎండిలు అతి తక్కువ ఖర్చుతో వైద్య సదుపాయం అందుబాటులోకి తీసుకువచ్చారని కొనియాడారు. బయట ఆసుపత్రులతో పోల్చితే కిమ్స్‌లో వైద్యానికి అయ్యే ఖర్చు నామమాత్రంగా ఆయన స్పష్టం చేసారు.


**ఎస్సెస్సీ మార్కుల లిస్టు పడిపోయినది**

యానాం దరియలతిప్పకు చెందిన పాము మణిశంకర్, సన్ ఆఫ్ నాగేశ్వరరావుకు చెందిన ఎస్సెస్సీ, రోల్ నెం. 1309201067 గల మార్కుల లిస్టు ఆగస్టు 30వ తేదీన పడిపోయినది. దరియలతిప్ప నుండి యానాంకు ఆఫీసు పని నిమిత్తం వస్తుండగా కురసంపేట జంక్షన్ ప్రధాన రోడ్డు మార్గంలో పడిపోయినది. ఇది ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది చిరునామాకు తెలియగోరుచున్నాము.

**పాము మణి శంకర్**
సన్ ఆఫ్ నాగేశ్వరరావు
డోర్ నెం. 5-4-196,
దరియలతిప్ప
యానాం
సెల్ నెం. 9515971181
9666734353

# జగన్‌మోహన్‌రెడ్డి ప్రజా సంకల్పయాత్రకు బ్రహ్మరథం





జాసంకల్ప యాత్ర లో భాగంగా బుధవారం సబ్బవరం మండలం రావులమ్మ పాలెం లో వైకాపా అధ్యక్షుడు వైయస్ జగన్మోహన్ రెడ్డిని కలిసి ఆయనతో అడుగులో అడుగు వేస్తున్న విశాఖ ఉత్తర నియోజకవర్గ0 39 వార్డ్ నాయకుడు భాగది విజయకుమార్ , 38 వ వార్డ్ నాయకుడు గుల్లిపల్లి చంద్రమౌళి, మరియు చిన్నారులు జీ. జితేష్ నాయుడు, జీ. తనీష్ నాయుడు



( మొదటి పేజీ తరువాయి )

తీరుస్తానని ఇక్కడ ఎమ్మెల్యే బండారు, మన ముఖ్యమంత్రి చంద్రబాబు హామీలు ఇచ్చి తిలోదకాలు ఇచ్చారని అన్నారు. నిజంగా సమస్య పరిష్కరించాలంటే చిత్తశుద్ధి వుండాలి. చంద్రబాబునాయుడుకి ఏ విషయంలోనూ చిత్తశుద్ధి లేదు. సింహాచలం దేవుడు సాక్షిగా మన అందరి ప్రభుత్వం వస్తే ఎన్‌టిపిసి సమస్యలు తీరుస్తానని హామీ ఇచ్చారు. ఫార్మాసిటీ దివంగత రాజశేఖర్ కృషి వల్ల వచ్చిందని దీంట్లో 18000మంది ఉద్యోగులు జాబ్ చేస్తున్నారని కాని మన ప్రాంతంవారు కాదని ఉత్తరాది ప్రాంతం నుంచి వచ్చినవారికి ఉద్యోగాలు వచ్చాయని అన్నారు. మన ప్రభుత్వం వస్తే లోకల్ వారికి ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చారు. భూదేవి చెరువు ఉత్తరాది సుజల స్రవంతి ప్రాజెక్టును 8లక్షలమంది రైతులకు సాగునీరు అందిస్తామని ఆనాడు ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ రిజర్వాయర్ వల్ల విజయనగరం, శ్రీకాకుళం, విశాఖపట్నం రైతులకు నీరు అందిస్తామని అన్నారు. కాని బాబు వచ్చి ఆ ప్రాజెక్టు ఊసి ఎత్తలేదని, ఇక్కడ భూములు అమ్మలేక నానా అవస్థలు పడుతూ రైతన్నల ఆడపిల్లలకు పెళ్ళిళ్లకు డబ్బు లేక నానా అవస్థలు పడుతున్నారని అన్నారు. ఈ జిల్లాలోని వున్న చెక్కర ఫ్యాక్టరీలు అన్ని నష్టాలతో వున్నాయని, ఇది చంద్రబాబు చేతగాని తనం వల్ల జరుగుతున్నాయని అన్నారు. రాజన్న రాజ్యం వస్తే వృద్ధులకు రూ.2000లు పెన్షన్, నవరత్న పథకాలు అందజేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విజయసాయిరెడ్డి, గుడివాడ అమర్‌నాధ్, బూడి ముత్యాలనాయుడు, వరుదు కల్యాణి, పెందుర్తి నియోజకవర్గం ఇన్‌ఛార్జి అధీప్‌రాజ్, కొటాన రాము, పెందుర్తి నియోజకవర్గం నాయకులు తదితరులు పాల్గొన్నారు.









## గురుపూజోత్సవం సందర్భంగా సన్మానాలు



















# ఉత్తరాంధ్ర వైకాపాకు కొత్త కళ

- 'నవ రత్నాలు' రాష్ట్ర ప్రగతికి దిక్సూచి
- వైఎస్ఆర్ మరణంతో ప్రగతి పట్టాలు తప్పింది
- రాజన్న రాజ్యం జగనన్నతోనే సాధ్యం
- వైకాపా కండువా కప్పుకున్న 'కళా' బంధువర్గం
- సాదరంగా ఆహ్వానించిన జగన్





విశాఖ సిటీ : మాజీ ముఖ్యమంత్రి, దివంగత నేత డాక్టర్ రాజశేఖర్ రెడ్డి పాలనాలో రాష్ట్రం స్వర్ణయుగాన్ని మరిపించిందని, ఆయన మరణం తర్వాత రాష్ట్రం ప్రగతి పట్టాలు తప్పిందని, మళ్లీ అటువంటి స్వర్ణయుగం రావాలంటే వైఎస్సార్ తనయుడు జగన్ మోహన్ రెడ్డితోనే సాధ్యమని వైద్య సేవకుడు, సంఘ సంస్కర్త, సామాజికవేత్త, ప్రజాభిమాని, కళా ఆసుపత్రి అధినేత డాక్టర్ పైడి వెంకట రమణమూర్తి కొనియాడారు. బుధవారం విశాఖ రూరల్ సబ్బవరం మండలంలో ప్రజా సంకల్ప యాత్రలో ఉన్న వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సమక్షంలో డాక్టర్ పి.వి. రమణ మూర్తి, డాక్టర్ పి. కళావతి వైకాపాలో చేరారు. వీరిరువురు భార్యభర్తలను జగన్ మోహన్ రెడ్డి పార్టీ కండువా వేసి పార్టీలోకి సాదరంగ ఆహ్వానించారు. అనంతరం డాక్టర్ రమణ మూర్తికి మద్దతుగా సుమారు అభిమానులు, కార్యకర్తలు వందలాదిమంది తరలివెళ్లారు. అనంతరం జగన్ పాదయాత్రలో పాల్గొని జగనన్న అడుగులో అడుగేస్తూ పార్టీ అభివృద్ధికి కొన్ని ముఖ్య సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పైడి వెంకట రమణమూర్తి మాట్లాడుతూ

వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు శాశ్వతంగా మేలు చేకూరుస్తాయని అన్నారు. ప్రధానంగా రాజీవ్ ఆరోగ్య శ్రీ, పేద విద్యార్థులకు ఫీజు రీయంబర్స్‌మెంట్, రేషన్ కార్డుల మంజూరు, పింఛన్లు ఇప్పించడం, భారీ మధ్య తరహా నీటి పారుదల ప్రాజెక్టులు తదితర అంశాల అమలుతో ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన వ్యక్తి రాజన్న అన్నారు. తండ్రి ఆశయ సాధనకు అనుకరిస్తూ ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన నవరత్నాలు లాంటి పథకాలు ప్రజా జీవనానికి దిక్సూచి అవుతాయని డాక్టర్ పైడి వెంకట రమణమూర్తి పేర్కొన్నారు. రాజన్న ఆశయ సాధనకు కుమారుడు జగన్‌మోహన్ రెడ్డి చేస్తున్న కృషి, అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలకు ఆకర్షితుడనై వైకాపాలో చేరుతున్నట్లు డాక్టర్ పైడి వెంకట రమణమూర్తి పేర్కొన్నారు.

తాను విద్యార్థి దశ నుండే వైఎస్సార్ విధానాలకు ఆకర్షితుడనై ప్రజా సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం, పేద రోగులకు కార్పొరేట్ స్థాయి వైద్యానందించడం, తగి విధంగా పరులకు ఉపకారం చేయడం తదితర ప్రోత్సాహక పనులు చేస్తూ సమాజ శ్రేయస్సే ధ్యేయంగా పాటుపడడం తనకు, తన కుటుంబ సభ్యులకు జీవిత ధ్యేయమని అన్నారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి పార్లమెంటరీ అధ్యక్షుడు గుడివాడ అమర్‌నాథ్, పార్లమెంటరీ నియోజకవర్గ సమన్వయకర్త వరుదు కల్యాణి, నగర నాయకులు చొక్కాకుల వెంకటరావు, బోకం శ్రీనివాస్, కొయ్య ప్రసాదరెడ్డి, కె.కె. రాజు, సనపల చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబుకు వైకాపా ఎమ్మెల్యేల లేఖ

అమరావతి: పార్టీ ఫిరాయించిన 22 మంది ఎమ్మెల్యేలపై అనర్హత వేటువేస్తేనే శాసనసభ సమావేశాలకు హాజరవుతామని వైకాపా ఎమ్మెల్యేలు స్పష్టం చేశారు. 22 మంది వైకాపా ఎమ్మెల్యేలను కొనుగోలు చేసి వారిలో నలుగురికి మంత్రి పదవులు ఇచ్చారని, వారందరినీ తక్షణం అనర్హులుగా చేయాలని ఎమ్మెల్యేలు డిమాండ్ చేశారు. రేపట్నుంచి ప్రారంభమయ్యే శాసనసభ సమావేశాలకు హాజరు కావాలని వైకాపా ఎమ్మెల్యేలకు స్పీకర్ కోడెల శివప్రసాద్ విజ్ఞప్తి చేసిన నేపథ్యంలో వైకాపా ఎమ్మెల్యేలు విజయవాడలో సమావేశమై చర్చించారు.

అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబుకు బహిరంగ లేఖ రాశారు. తాము ఎందుకు శాసన సభకు హాజరు కావడం లేదో తెలియజేస్తూ నాలుగు పేజీల లేఖ రాశారు. మీరు నడుపుతోన్న సభను శాసన సభ అంటారా అని లేఖలో ప్రశ్నించారు.

ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా చేసిన దుర్మార్గాలపై ప్రజలకు క్షమాపణ చెప్పాలని వైకాపా ఎమ్మెల్యేలు డిమాండ్ చేశారు.

## హైదరాబాద్‌లో ఎలక్ట్రిక్ బస్సులు

హైదరాబాద్: హైదరాబాద్ నగరంలో ఆర్టీసీ ఆధ్వర్యంలో ఎలక్ట్రిక్ బస్సులు అందుబాటులోకి వచ్చాయి. మొదటి దశలో భాగంగా 40 ఎలక్ట్రిక్ బస్సులను ఆర్టీసీ సమకూర్చుకొంది. సచివాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎలక్ట్రిక్ బస్సులను ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ మిశ్రా, పురపాలక శాఖ ముఖ్యకార్యదర్శి అరవింద్ కుమార్ ప్రారంభించారు. కాలుష్య రహిత ఎలక్ట్రిక్ బస్సుల వల్ల ఎంతో ప్రయోజనం ఉంటుందని, మొదటి దశలో శంషాబాద్ విమానాశ్రయానికి నడుపుతారని అజయ్ మిశ్రా తెలిపారు.

## పట్టిసీమతో కృష్ణా డెల్టాను స్థిరికరించాం

అమరావతి: పట్టిసీమతో కృష్ణా డెల్టాను స్థిరికరించామని సీఎం చంద్రబాబు చెప్పారు. కృష్ణా నీటిని రాయలసీమ ప్రాజెక్టులకు తరలించామని, కడప జిల్లాకే 70 నుంచి 100టీఎంసీల కృష్ణా నీటిని తరలించామన్నారు. వచ్చే నెలలో పోలవరం గేట్ల ఏర్పాటు చేస్తామని తెలిపారు.

పోలవరం డీపీఆర్‌పై కేంద్రం నుంచి ఇంకా సమాధానం రాలేదని, ప్రాజెక్టులపై ఇప్పటికే రూ.58 వేల కోట్లు ఖర్చు చేశామని చంద్రబాబు వివరించారు.

క్రువ్వ నివార్ణుకు చేపట్టాల్సిన అన్ని కార్యక్రమాలు కొనసాగిస్తున్నామని, ప్రతి ఏడాది రెండంకెల వృద్ధిరేటు సాధిస్తున్న రాష్ట్రం ఏపీనేనని చంద్రబాబు చెప్పారు.

## సర్వేపల్లికి ప్రముఖుల ఘన నివాళి



హైదరాబాద్: భారత మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి వేడుకలు హైదరాబాద్‌లో ఘనంగా జరిగాయి. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని లోయర్ ట్యాంక్‌బండ్‌పై ఉన్న సర్వేపల్లి విగ్రహానికి ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి పూల మాల వేసి అంజలి ఘటించారు. ఎంపీ బండారు దత్తాత్రేయ, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కె.లక్ష్మణ్, ఎమ్మెల్సీ రామచంద్రరావు, ఐఏఎస్ అధికారి విజయ్‌కుమార్, ఇతర ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. వివిధ పాఠశాలల విద్యార్థులు ఈ వేడుకలకు హాజరయ్యారు. యావత్ దేశం, విద్యార్థి లోకానికి ఆదర్శంగా నిలిచిన సర్వేపల్లి రాధాకృష్ణన్ సేవలు చిరస్మరణీమని బండారు దత్తాత్రేయ కొనియాడారు. విలువలతో కూడిన విద్య కోసం కృషి చేసిన రాధాకృష్ణన్ స్ఫూర్తిని అందరూ అందుకోవాలన్నారు. దేశంలో అవినీతి, అత్యాచారాలు, నిరుద్యోగం నిరోధించినప్పుడే నిజమైన స్వాతంత్ర్యం అని పేర్కొన్నారు.

LOANS / లోన్స్
HAPPY HOMES
We arrange Business Loans
Mortgage Loans
Home Loans Personal Loans
and Pvt. Loans... Etc.,
94902 33750

## తూర్పు నౌకాదళంలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

### ఉత్తమ సేవలందించినందుకు గాను సత్కారాలు




తూర్పు నౌకాదళం ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంది. తూర్పు నౌకాదళానికి చెందిన 14 సిబిఎస్ఇ అనుబంధ స్కూళ్లకు చెందిన ప్రిన్సిపాళ్లు మరియు ఉపాధ్యాయులకు విద్యాలయంలో వారి సేవలకుగాను తూర్పు నౌకాదళ అధికారులు శుభాకాంక్షలు తెలిపి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నావికా విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.



కొత్త డిఎంహెచ్ఓ డా. సనపల తిరుపతిరావుకు వైద్య మరియు ఆరోగ్య మంత్రిత్వ శాఖ వారి తరపున బి. బాలకృష్ణబాబు, వై. నారాయణరావు, ఇతర సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

## గీతంలో ఉపాధ్యాయ దినోత్సవం



సాగర్‌నగర్ : డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా గీతం విశ్వవిద్యాలయం నాలెడ్జ్ రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో బుధవారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విగ్రహానికి గీతం విశ్వవిద్యాలయం వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎమ్.ఎస్.ప్రసాదరావు, ప్రొ వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎమ్.పోతరాజు, ప్రిన్సిపాల్స్ ప్రొఫెసర్ కె.లక్ష్మీప్రసాద్, ప్రొఫెసర్ ఎస్.గణపతి, విద్యార్థి వ్యవహారాల విభాగం డైరక్టర్ ప్రొఫెసర్ కె.వీరభద్రం, గ్రంథాలయాధికారిణి డాక్టర్ నాగరత్నామణి, అడ్వైజర్ శశికళ పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళులర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జీవిత చరిత్రకు సంబంధించిన విశేషాలను వివరిస్తూ అధ్యాపకులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఎన్నికల మేనిఫెస్టో ప్రకటన

హైదరాబాద్: తెలంగాణలో రాజకీయం రసవత్తరంగా మారింది. ముందస్తు ఎన్నికలకు టీఆర్ఎస్ సన్నద్ధమవుతుంటే.. కాంగ్రెస్ మరో అడుగు ముందుకేసి ఏకంగా ఎన్నికల మేనిఫెస్టోలోని అంశాలను ప్రకటించింది. గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో టీ పీసీసీ చీఫ్ ఉత్తమ్‌కుమార్ రెడ్డి ఈ వివరాలను ప్రకటించారు. ఆరేడు నెలల నుంచి మేనిఫెస్టోకు కసరత్తు జరిగిందని ఆయన చెప్పారు. ఎన్నికల మేనిఫెస్టో కమిటీ ప్రతిపాదనలలోని ప్రధానాంశాలు..

**టీ కాంగ్రెస్ మేనిఫెస్టో ప్రధానాంశాలు**

- ఇంటి స్థలం ఉన్న అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఇల్లు
- ఇళ్లు లేని కుటుంబాలకు రూ.5 లక్షలు
- కల్యాణ లక్ష్మీ సహా బంగారు తల్లి పథకం పునరుద్ధరణ
- ఎస్టీ, ఎస్సీ, మైనార్టీలకు 200 యూనిట్ల వరకూ ఉచిత విద్యుత్
- అన్ని రకాల పెన్షన్లు రెట్టింపు
- ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు అదనంగా రూ.2 లక్షలు
- డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు కట్టుకుంటే రూ.5 లక్షలు
- దివ్యాంగులను పెళ్లి చేసుకుంటే రూ.2లక్షలు

ఇదిలా ఉంటే.. మేనిఫెస్టో ప్రకటించిన సందర్భంగా కేసీఆర్ ప్రభుత్వంపై ఉత్తమ్ విమర్శలు చేశారు. ఇందిరమ్మ ఇళ్లలో అవకతవకలను నిరూపించలేకపోయారని చెప్పారు. టీఆర్ఎస్ ప్రభుత్వం 4లక్షల ఇందిరమ్మ ఇళ్లకు బిల్లులు ఆపేసిందని ఆరోపించారు. అసంపూర్తిగా ఉన్న ఇందిరమ్మ ఇళ్లను పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## పార్టీ బలోపేతానికి కృషి చేస్తా

అమరావతి: తెదేపా పొలిట్‌బ్యూరో సభ్యురాలు, శ్రీకాకుళం జిల్లా రాజాం నియోజకవర్గ ఇంఛార్జి, మాజీ స్పీకర్ ప్రతిభా భారతి ముఖ్యమంత్రి చంద్రబాబును ఆయన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా జిల్లా రాజాం నియోజకవర్గంలోని పరిస్థితులను చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లారు. నియోజకవర్గంలో గ్రూపులు కట్టేలా కొందరు ప్రొత్సహిస్తున్నారని ఫిర్యాదు చేశారు.




HOTEL VIJAYABHANU

| Tariff | Non A/c. | A/c. |
|---|---|---|
| Single Occupancy | 600/- | 850/- |
| Double Occupancy | 800/- | 950/- |

Opp : C.M.R. Shopping Mall, Near Jagadamba Centre,
Visakhapatnam - 02. Ph : 2709799, 2709299, Ct : 98665 49555



Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of VIJAYABHANU PUBLICATIONS PVT. LTD., Published and Printed at VIJAYABHANU PRESS, D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com

# మనకందరికీ ఆదర్శనీయులు రాధాకృష్ణ, మదర్ థెరస్సా

### విశాఖ తూర్పు నియోజకవర్గ వైకాపా సమన్వయకర్త వంశీకృష్ణ శ్రీనివాస్



విశాఖపట్నం: మనకందరికీ ఆదర్శనీయులు, ప్రాతఃస్మరణీయులైన రాధాకృష్ణన్, సేవా రంగంలో పేరుతెచ్చుకున్న మదర్ థెరిస్సా కృషి అనిర్వచనీయమని విశాఖ తూర్పు నియోజకవర్గ వైకాపా సమన్వయకర్త వంశీకృష్ణ శ్రీనివాస్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక ఉషోదయ జంక్షన్ వద్ద గల పార్టీ కార్యాలయంలో రాధాకృష్ణన్, మదర్‌తెరిస్సా చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వంశీ కృష్ణ మాట్లాడుతూ మాజీ రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి మరియు ప్రేమమూర్తి మదర్ థెరిస్సా వర్ధంతి సందర్భంగా వారిద్దరూ మనకందరికీ సర్వదా ఆదర్శనీయులని అభివర్ణించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా శ్రీ కృష్ణాపురం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దయానిధిని దుశ్శాలువ, పూల గుచ్ఛానితో సన్మానించారు. బోని శివరామకృష్ణ, నడింపల్లి కృష్ణంరాజు, పీతల మహేష్, ఆలీ, ప్రచార కమిటీ సభ్యుడు పీతల గోవింద్ మధుపాడ రవి, రాజేష్, కాశి, నరేష్, సూరిబాబు, పైడి శ్రీను, శ్రీధర్, బుజ్జిరెడ్డి, బంగార్రాజు, చిన్నారావు, కమల్, లీగల్ సెల్ ప్రసాద్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఘనంగా సర్వేపల్లి రాధాక్రిష్ణ జయంతి

ఆంధ్రా యూనివర్శిటీః డాక్టర్ సర్వేపల్లి రాధాక్రిష్ణ జయంతి వేడుకలను వై.యస్.ఆర్.స్టూడెంట్ యూనియన్ ఆధ్వర్యంలో ఆంధ్రాయూనివర్శిటీ ఆర్ట్స్ కళాశాల ఎదుట నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వై.యస్.ఆర్.యస్.యు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.కాంతారావు మాట్లాడుతూ డాక్టర్ సర్వేపల్లి రాధాక్రిష్ణ జయంతిని ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకుంటారు. గురువులు మనలో ఉన్న అజ్ఞానాన్ని తొలగించేవాడు. 1962 నుండి కేంద్ర ప్రభుత్వం ఆయన పుట్టిన రోజును సెప్టెంబర్ 5న ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకుంటుంది. 1931లో ఆంధ్రాయూనివర్శిటీ ఉపకులపతిగా పనిచేశారు. తొలి ఉపరాష్ట్రపతిగా 1952 నుండి 1962 మధ్య ఉపరాష్ట్రపతిగా ఉన్నారు. 1962 నుండి 1967 వరకు రెండో రాష్ట్రపతిగా పనిచేశారు. డా॥ రాధాక్రిష్ణగారు ఆంధ్రాయూనివర్శిటీ వైస్‌ఛాన్సలర్‌గా పనిచేసి రాష్ట్రపతి స్థాయికి ఎదగటం స్ఫూర్తి దాయకమని, ఆయన స్ఫూర్తితో విద్యార్థులందరూ ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో విశాఖ పార్లమెంట్ విద్యార్థి విభాగం అధ్యక్షులు బి.కాంతారావు, అరకు పార్లమెంట్ విద్యార్థి విభాగం అధ్యక్షులు టి.సురేష్‌కుమార్, రాష్ట్ర కార్యదర్శి బి.మోహన్‌బాబు, విద్యార్థి నాయకులు సన్నపు కుమారస్వామి, జగదీష్, జగత్‌రామ్, క్రాంతికిరణ్, సాయిక్రిష్ణ, లీలాక్రిష్ణ, వెంకటేష్, తరుణ్, సుదర్శన్ రెడ్డి, హరి, మూర్తి మరియు అధికసంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు

### బీచ్ పర్యాటకులకు ఇబ్బంది కలిగితే చర్యలు తీసుకుంటాం : జోనల్ కమిషనర్

భీమునిపట్నం : భీచ్ లైట్ హౌస్ వద్ద వున్న గవ్వల దుకాణం రోడ్ ను ఆక్రమించి పర్యాటకులకు లైట్ హౌస్ మరియు బీచ్ ముఖద్వారం కనిపించకుండా విస్తరిస్తూ గత ఆదివారం పనులు ప్రారంబించగా జి.వి.ఎం.సి అదికారులు నిలిపివేయమని ఆదేశించినా సదరు అసామీలు భేఖాతరు చేసి నిర్మాణం చేసినందున పోలీస్ వారి సహకారం తో మంగళవారం తొలగించామని. షాపు తొలగింపు విషయం లో చేసిన ఆరోపణలు నిరాదారణమైనవి అని జోనల్ కమీషనర్ పి.దుర్గాప్రసాద్ అన్నారు.

# పెరుగుతున్న పెట్రోల్, డీజిల్ ధరలను నియంత్రించాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శి కె.లోకనాధం

విశాఖపట్నంః పెరుగుతున్న పెట్రోల్, డీజిల్ ధరలను నియంత్రించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా వైఫల్యాం చెందాయి. ఈ ప్రభుత్వ విధానాలను సిపిఎం విశాఖ జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తోందని సిపిఎం జిల్లా కార్యదర్శి లోకనాధం డిమాండ్ చేశారు.

మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పెట్రోలుపై 105శాతం, డీజిల్‌పై 330 శాతం పన్నులు పెంచింది. ఎక్సైజ్ సుంకాలను పెంచి ప్రజలను దోపిడీ చేస్తుంది. ఎక్సైజ్ సుంకాన్ని తగ్గిస్తే కాస్త భారం తగ్గుతుంది. కాని ఆ దిశగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆలోచించకపోవడం అన్యాయమని అన్నారు.

పెట్రోలు, డీజిల్ ధరలు పెరగడమంటే రవాణా చార్జీలతో సహా అన్ని ధరలు పెరగడమే. ఆర్టీసి, ఆటో చార్జీలు, లారీ, ట్రాక్టరు ఇతర వాహనాల కిరాయిలు భారీగా పెరిగాయి. దీనితో ఉత్పత్తి వ్యయం, రవాణా చార్జీలు పెరిగి నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. మోటారు సైకిళ్ళు తదితర వ్యక్తిగత వాహనాలు వినియోగించే వారిపై అదనపు భారం పడి కుటుంబ వ్యయం పెరుగుతుంది.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దోపిడీ ఇలాగే సాగితే కొద్దిరోజుల్లోనే పెట్రోల్, డీజిల్ లీటరు రూ.100కు చేరుకున్నా ఆశ్చర్యం లేదు. నేను అధికారంలోకి వచ్చిన వెంటనే 100 రోజుల్లో చమురు ధరలను నియంత్రణ చేస్తానని చెప్పి మోడీ గద్దెనెక్కారు. ధరల నియంత్రణ చేయలేదు సరికాదా రోజురోజుకి ధరలు పెంచుతూ సామాన్య, మధ్యతరగతి ప్రజల నడ్డి విస్తున్నారు. కావునా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే ధరలను నియంత్రించి, పెరిగిన ధరలను ఉపసంహరించుకోవాలని సిపిఎం పార్టీ ప్రభుత్వాలను డిమాండ్ చేస్తోంది. లేనియడల ప్రజాగ్రహానికి గురికాకతప్పదని సిపిఎం హెచ్చరిస్తోంది.

# ఫ్లైఓవర్ నిర్మాణానికి భూసేకరణపై సమావేశం




విశాఖ సిటీః గాజువాక దగ్గర వడ్లపూడి-ఆటోనగర్ మధ్య రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి భూసేకరణ నిమిత్తం రోడ్లు, భవనాల శాఖ అధికారులు, ఐలా అధికారులు, ఎపిఐఐసి అధికారులు, జివిఎంసి అధికారులతో రహదారులు మరియు భవనాల శాఖ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు బ్రిడ్జి నిర్మాణం కొరకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ భూసేకరణ అవసరం లేకుండా ఎపిఐఐసి, ఐలా అధీనంలో ఉన్న భూమిని బ్రిడ్జి నిర్మాణం కొరకు అభ్యంతరం లేదని మంత్రి తెలిపారు. మొత్తం నాలుగు ఎకరాల భూమిని 1.2 ఎకరాలు ఎపిఐఐసి ఆధీనంలో ఉన్నదని, మిగిలిన భూమి రైల్వే శాఖకు సంబంధించినదని, రైల్వే శాఖ అధికారులు జిల్లా కలెక్టర్‌తో ఒక వారం రోజుల్లో సమావేశం ఏర్పాటు చేసి తుది నిర్ణయం తీసుకుని బ్రిడ్జి త్వరగా నిర్మించుటకు అన్ని చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. ఈ బ్రిడ్జి నిర్మాణానికి ఆర్ అండ్ బి అధికారులు తదుపరి సమావేశం అయిన వెంటనే టెండర్లు పిలిచి పనులు ప్రారంభించేటట్లు చర్యలు తీసుకోవాలని ఆర్ అండ్ బి అధికారులను మంత్రి ఆదేశించారు.

ఈ సమావేశంలో ఆర్ అండ్ బి చీఫ్ ఇంజనీర్ నయాముల్లా, సూపరింటెండెంట్ ఇంజనీర్ మురళీ కృష్ణ, ఐలా చైర్మన్ ఎన్. శేషగిరి రావు, జివిఎంసి అధికారులు పాల్గొన్నారు.

## అప్పన్నను దర్శించుకున్న సినీ డైరెక్టర్ కె.రాఘవేంద్రరావు

సింహాచలం : వరహాలక్ష్మీనరసింహస్వామి వారిని బుదవారం సినీ డైరెక్టర్ కె.రాఘవేంద్రరావు దర్శించుకున్నారు. ముందుగా ఆలయ అధికారులు సాదర స్వాగతం పలుకగా అంతరాలయంలో అర్చకస్వాములు ప్రత్యేకార్చనలు జరపగా కప్పస్తంబ ఆలింగనం అనం తరం బేడామండపంలో వైదికులు అశీర్వచనం పలుకగా ఆలయ అధికారులు అప్పన్న చిత్రపటం ప్రసాదం అందజేశారు.



# పరిశ్రమల్లో ఇనుస్ట్రుమెంటేషన్ నిపుణులు కీలకం



ఆంధ్రా యూనివర్శిటీః యాంత్రీకరణ నేపథ్యంలో ప్రతీ పరిశ్రమలో ఇనుస్ట్రుమెంటేషన్ నిపుణులు కీలకంగా నిలుస్తున్నారని ఏయూ వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు అన్నారు. బుధవారం ఉదయం ఏయూ ఇనుస్ట్రుమెంటేషన్ విభాగంలో రెండు స్మార్ట్ క్లాస్‌రూమ్‌లను ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ విభాగాలకు అవసరమైన మౌలిక వసతులను పూర్తిస్థాయిలో సమకూర్చడానికి కృషిచేస్తున్నామన్నారు. వనరులను సద్వినియోగం చేసుకుంటూ విద్యార్థులు ఉన్నతంగా ఎదగాలని సూచించారు.అన్ని విభాగాలలో స్మార్ట్ క్లాస్‌రూమ్‌లను అభివృద్ధి చేయడం జరుగుతోందన్నారు. అత్యుత్తమ నైపుణ్యాలను కలిగిన మానవ వనరులను సమాజానికి అందించే దిశగా అచార్యులు పనిచేయాలన్నారు.

ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి.ఎస్ అవధాని మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా ఇనుస్ట్రుమెంటేషన్ విభాగం అద్వితీయ ప్రగతిని సాధించిందన్నారు. ఉపాధి అవకాశాలలో సైతం ముందున్నారన్నారు. అన్ని రంగాలలో విద్యార్థులు రాణించడం మంచి పరిణామమన్నారు.

విభాగాధిపతి ఆచార్య డి.వి రామకోటి రెడ్డి మాట్లాడుతూ ప్రయోగశాలలను విస్తరించడం జరుగుతోందన్నారు. ఆధునిక, స్మార్ట్ తరగతి గదులను సమకూర్చడం జరిగిందన్నారు. శాప్ నిధులతో రూ 1.5 కోట్ల వ్యయంతో ప్రయోగశాలలు అభివృద్ధి చేసామన్నారు.

అదనపు భవానికి శంకుస్థాపన...

విభాగంలో అదనపు అంతస్థు నిర్మానానికి వీసీ నాగేశ్వర రావు శంకుస్థాపన చేశారు. రెండో అంతస్థులో ప్రయోగశాల ఏర్పాటుకు అనువుగా నూతనంగా నిర్మించనున్న 6 వేల చదరపు అడుగుల భవనానికి పూజచేసి లాంఛనంగా ప్రారంభించారు. 1.2 కోట్ల వ్యయంతో దీనిని నిర్మించనున్నారు.

కార్యక్రమంలో ఆచార్య వజీర్ మహ్మద్, డాక్టర్ ఎం.జి మాధవ బాబు, మాజీ ప్రిన్సిపాల్ ఆచార్య సి.హెచ్.వి రామచంద్రమూర్తి, భుజంగ రావు, శ్రీనివాస రావు విభాగ ఆచార్యులు, పరిశోధకులు, విద్యార్థులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## గురుశిష్య సాంప్రదాయమే మానవజాతికి శ్రీరామరక్ష

### ఎ.యు.లో ఘనంగా గురుపూజోత్సవం



విశాఖపట్నం : గురుశిష్య సాంప్రదాయమే మానవజాతికి శ్రీరామరక్ష అని ఆంధ్రాయూనివర్సిటీ అకడమిక్ ఎఫైర్స్ డీన్ ఆచార్య ఎం.వి.ఆర్. రాజు అన్నారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి నేపథ్యంలో ఆంధ్రాయూనివర్శిటీ సైకాలజీ విభాగంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు గురుపూజోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించారు. తొలుత సర్వేపల్లి చిత్రపటానికి ఆచార్యులు, విద్యార్థులు పూలమాలలు వేసి ఘననివాళులర్పించారు. ఈ సందర్భంగా డీన్ ఎం.వి.ఆర్. మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ఆంధ్రాయూనివర్శిటీ పురోగభివృద్ధిపదంలో పయనిస్తుందన్నారు. విద్యారంగంలో ఎ.యు. అగ్రభాగంలో వుందన్నారు. ప్రపంచంలోనే మానసిక ఒత్తిడిలో భారత్ రెండోస్థానంలో వుందన్నారు. ఇందుకు తగ్గట్లుగా మరన్ని పరిశోధనలు జరగాలన్నారు. సైకాలజిస్టుల ప్రాముఖ్యత బాగా పెరిగిన నేపథ్యంలో ఆయా కోర్సులకు అత్యంత డిమాండ్ లభిస్తుందన్నారు. ప్రైవేటు యూనివర్శిటీల కంటే ఎ.యు.లో సైకాలజీకి అత్యంత ఆదరణ లభిస్తుందన్నారు. విద్యార్థులకు సమగ్రంగా పాఠ్యాంశాలను బోధించి వారిని భావితరాల వారసులుగా తీర్చిదిద్దాలని ఆధ్యాపకులకు పిలుపునిచ్చారు. సైకాలజీ విభాగాధిపతి ఆచార్య ఆనందరావు మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదినం రోజున గురుపూజోత్సవం ఘనంగా నిర్వహించుకోవడం అభినందనీయమన్నారు. విద్యార్థులు వారు ఎంచుకున్న కోర్సుల్లో రాణించి ఉజ్వలభవిష్యత్తు దిశగా ముందుకు సాగాలన్నారు. విశ్రాంత ఫ్యాకల్టీ మెంబర్సు అశోక్, నిర్మలాదేవిలు మాట్లాడుతూ ప్రతిఒక్క విద్యార్థి ఉన్నత విద్యాభ్యాసం సాగించి దేశాభివృద్ధి పాటుపడాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా సైకాలజీ విభాగం విద్యార్థులను అభినందించారు. అధ్యాపకులు, విద్యార్థులు సంయుక్తంగా డీన్ రాజు, విభాగాధిపతి ఆనందరావు, ఫ్యాకల్టీ మెంబర్స్ అశోక్, నిర్మలాదేవి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా తరగతిగదులను సాంప్రదాయబద్ధంగా అలంకరించారు. విద్యార్థి విద్యార్థులు పాటలు పాడి సందడి చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకురాలు సునీత, వైజాగ్ జర్నలిస్టుల ఫోరమ్ అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు, స్కాలర్సు సుభాషిణి, రూప, అంజని, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల కృషితోనే విద్యార్థుల ప్రగతి సాధ్యం



ఆంధ్ర విశ్వవిద్యాలయంః ఉపాధ్యాయుల కృషి ఫలితంగానే విద్యార్థులు ఉన్నతంగా ఎదగడం సాధ్యపడిందని ఏయూ వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు అన్నారు. బుధవారం ఉదయం ఏయూ మాజీ వీసీ, మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినాన్ని పురస్కరించుకుని ఆర్ట్స్ కళాశాల వద్దనున్న ఆయన విగ్రహానికి పూలమాల వేసారు. అనంతరం మాట్లాడుతూ దేశమంతా సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినాన్ని గురుపూజోత్సవంగా జరుపుకోవడం, అటువంటి మహోన్నత విద్యావేత్త ఆంధ్రవిశ్వవిద్యాలయం ఉపకులపతిగా పనిచేయడం ఎంతో గర్వకారణమన్నారు. ప్రతీ విద్యార్థి భవిష్యత్తును మలిచే శక్తి అధ్యాపకుడేనన్నారు. విద్యార్థి వికాసానికి, ప్రగతికి అవసరమైన మార్గదర్శనంతోనే మన అభ్యున్నతి సాధ్యపడిందన్నారు. పాఠశాల స్థాయి నుంచి విశ్వవిద్యాలయ స్థాయి వరకు ప్రతీ దశలో మనకు బోధన జరపిన అధ్యాపకులను గుర్తుచేసుకోవడం ఎంతో అవసరమన్నారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య కె.నిరంజన్, అకడమిక్ డీన్ ఆచార్య ఎం.వి.ఆర్ రాజు, ఆచార్య కె.రామ మోహన రావు, టి.వినోద రావు, పాలక మండలి సభ్యులు ఆచార్య ఎం.ప్రసాద రావు తదితరులు పాల్గొన్నారు.

ఆటా కార్యాలయంలో నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమంలో వీసీ నాగేశ్వర రావు పాల్గొన్నారు. సర్వేపల్లి చిత్రపటానికి పూలమాల వేసారు. కార్యక్రమంలో ఆటా అద్యక్షుడు జాలాది రవి, ఉపాద్యక్షుడు ఎన్.ఏ.డి పాల్, కార్యదర్శి డి.వి రామకోటి రెడ్డి తదితరులు పాల్గొన్నారు. రసాయన శాస్త్ర విభాగంలో నిర్వహించిన కార్యక్రమంలో తన గురువు ఆచార్య కె.వి రమణను వీసీ నాగేశ్వర రావు సత్కరించారు. కార్యక్రమంలో ఆచార్య ఆర్.మురళీకృష్ణ, వాణి, శివరావు తదితరులు పాల్గొన్నారు. కామర్స్ మేనేజ్‌మెంట్ విభాగం విద్యార్థులు టిఎల్ఎన్ సభామందిరంలో నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవంలో వీసీ నాగేశ్వర రావు పాల్గొన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఆచార్య కె.రామ మోహన రావు, డిసిఎంఎస్ విభాగాధిపతి ఆచార్య సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

విద్యా విభాగంలో నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవంలో విభాగాధిపతి ఆచార్య గార లచ్చన్న వీసీ నాగేశ్వర రావును సత్కరించారు. కార్యక్రమంలోప్రవేశాల సంచాలకులు ఆచార్య నిమ్మ వెంకట రావు పాల్గొన్నారు. ఫ్యాకల్టీ క్లబ్‌లో సర్వేపల్లి చిత్రపటానికి వీసీ పూలమాల వేసారు. కార్యక్రమంలో వర్సిటీ ఆచార్యులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

ఏయూ మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో నిర్వహించిన గురుపూజోత్సవంలో ఆర్ట్స్ కళాశాలప్రిన్సిపాల్ ఆచార్య కె.రామ మోహన రావును సత్కరించారు. కార్యక్రమంలో అకడమిక్ డీన్ ఆచార్య ఎం.వి.ఆర్ రాజు, సంచాలకులు ఆచార్య పి.విశ్వనాథం, ఆచార్య కె.శ్రీరాములు, ఆచార్య ఎన్.ఏ.డి పాల్, ఆచార్య జాలాది రవి తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సేవలు ప్రశంసనీయం

విశాఖపట్నం : సూర్యాభాగ్ దరి పోలీస్ రిజర్వ్ బ్యారెక్స్ క్వార్టర్స్‌లో గల పబ్లిక్ & పోలీస్ అసోసియేషన్ ఫర్ స్ట్రీట్ చిల్డ్రన్ పాపాహోం ప్రాంగణంలో డా॥ సర్వేపల్లి రాధాకృష్ణ జన్మది నోత్సవాన్ని పురస్కరించుకొనిఘనంగా ఉపాధ్యాయుల దినోత్సవాన్ని నిర్వహించినాము. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఫార్మర్ హెడ్ ఆఫ్ ది డిపార్టుమెంట్, ఎలక్ట్రానిక్స్ & కమ్యూనికేషన్స్ గీతం కాలేజీ విశ్రాంతి ఆచార్యులు పి.రమేష్ హాజరైనారు. అనంతరం వారు పాపాహోం బాలబాలికలనుద్దేశించి ప్రసంగిస్తూ విద్యార్థిలో ఉన్న అజ్ఞానాన్ని తొలగించి జ్ఞానాన్ని ప్రసాదించడంలో ఉపాధ్యాయులు కీలకమైన పాత్ర పోషిస్తున్నారని ఉపాధ్యాయులుగా విద్యార్థుల పట్ల వారు చేస్తున్న సేవలను ప్రశంసించారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించిన పాపాహోం కమిటీ సభ్యులను అభినందించారు. పాపాహోం అధ్యక్షులు పి.సత్యనారాయణ మాట్లాడుతూ పాపాహోం బాలబాలికలకోసం ఏర్పాటు చేశామన్నారు. పాపాహోం బాలబాలికలకోసం చేపడుతున్న సేవా కార్యక్రమాలను తెలిపారు. నగరంలో వివిధ పాఠశాలలకు చెందిన



ఉపాధ్యాయులైన పి.సుశీల, కె.అప్పారావు, కె.జలర్ఘూక్షి, సోనీ టాంక్‌లను ఘనంగా సత్కరించినాము.

ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు పి.సత్యనారాయణ, సంస్థ కార్యదర్శి పి.వెంకటేశ్వరరావు, కోశాధికారి వెంకటరత్నం, పాపాహోం కార్యవర్గసభ్యులు డి.సూర్యప్రకాశరావు, ఆర్.సి.జైన్, వి. రాజ్యలక్ష్మి, పాపాహోం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# స్కూల్ టీచర్స్‌కు కెకె రాజు చేతుల మీదుగా గౌరవ సత్కారం

### ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా సన్మానాలు

కంచరపాలెం : 41 వార్డు జీవీఎంసీ హై స్కూల్ లో ఉపాధ్యాయుల దినోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు .ఈ

సందర్భంగా వైయస్ఆర్సీపీ చల్లా ఈశ్వర రావు ఆధ్వర్యంలో జరిగినా ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథి వైయస్ఆర్సీపీ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కేకే రాజు స్కూల్ టీచర్స్ కి గౌరవ సన్మానం చేశారు.

ముందుగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్ర పటమునకు పూలమాలవేసి నివాళులు అర్పించారు .ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను అయన గుర్తుచేశారు. అంతేకాకుండా పలువురు విశ్రాంత అధ్యాపకులను సన్మానించారు

స్కూల్లో ఉన్న పిల్లలందరికీ చాక్లెట్స్ పంచారు.

పిల్లలందరూ వేసిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరింపజేశాయి .

ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయ ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు .